http://www.agnidharanews.com

# అగ్నిధార

నిజాల నిప్పు కణిక

శనివారం 16 ఆగస్టు 2025

ఎడిటర్: చేగొండ రవి కుమార్ యాదవ్

పేజీలు : 5    వెల : 5/-

Published from Peddapalli Ciculated by Hyderabad, , , Sangareddy, jagityala, Rangareddy, Khammam,Medchal Medak Siddipet, Nalgonda, , warangal, Nizamabad

**విలేకరులు కావలెను**

ప్రజా గళాన్ని బలంగా వినిపిస్తూ.. అవినీతిపై సమరాన్ని సాగిస్తున్న అగ్నిధార తెలుగు దినపత్రికలో పనిచేయుటకు అనుభవం, ఆసక్తి గల వారికి అవకాశం కలదు. అన్ని జిల్లాలు, డివిజన్లు, మున్సిపల్ మరియు మండల కేంద్రాల్లో విలేకరులు కావలెను.

ఆసక్తి కలిగినవారు సంప్రదించగలరు

సెల్ : 80088 17828

## దేశానికి రక్షణగా.. శ్రీకృష్ణుడి స్ఫూర్తితో

# 'మిషన్ సుదర్శన్ చక్ర'



- భారత్‌ను రక్షించేందుకు సుదర్శన్ చక్ర సిద్ధం
- వచ్చే పదేళ్లలో దేశీయ సాంకేతికతతో అభివృద్ధి చేయనున్న ఈ వ్యవస్థ కీలక ప్రదేశాలను కాపాడనుంది
- ప్రతి పౌరుడు దీని కింద సురక్షితంగా ఉన్నట్లు భావిస్తారని ప్రధాని భరోసా
- ప్రస్తుత కాలంలో దేశంలోని కీలకమైన మౌలిక వసతులను ముప్పు నుంచి రక్షించాల్సిన అవసరం ఉంది
- దేశంలో సాంకేతికత అభివృద్ధి విదేశాలపై ఆధారపడటాన్ని గణనీయంగా తగ్గిస్తోంది
- మహాభారతంలోని శ్రీ కృష్ణుడి స్ఫూర్తితో ఈ నిర్ణయం
- జీఎస్టీలో కొత్త తరం సంస్కరణలు
- త్వరలో మేడ్ ఇన్ ఇండియా చిప్‌లు
- ఒకప్పుడు తిండిగింజల కోసం..
- అణు ఇంధనంలో ప్రైవేటు పెట్టుబడులు

మహాభారతంలో శ్రీకృష్ణుడి స్ఫూర్తితో ఎలాంటి ముప్పునుంచైనా దేశాన్ని రక్షించేందుకు వీలుగా మిషన్ సుదర్శన్ చక్రను అనే ఆధునిక ఆయుధ వ్యవస్థను అందుబాటులోకి తెస్తున్నట్లు ప్రధాని మోదీ ప్రకటించారు. 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల్ని పురస్కరించుకుని ప్రధాని మోదీ ఎర్రకోట వేదికగా 103 నిమిషాల పాటు సుదీర్ఘ ప్రసంగం చేశారు. ఈ ప్రసంగంలో .. రాబోయే పదేళ్లలో అంటే 2035 నాటికి, దేశ భద్రత కోసం రక్షణా కవచాన్ని అందుబాటులోకి తేనున్నాం. అందుకే శ్రీకృష్ణుడి స్ఫూర్తితో సుదర్శన చక్ర మార్గాన్ని ఎంచుకున్నట్లు చెప్పారు. ఆత్మనిర్భర్ భారత్ లక్ష్యాన్ని మరింత బలోపేతం చేసేందుకు సుదర్శన్ చక్ర ఆయుధ వ్యవస్థ 2035 నాటికి అభివృద్ధి అవుతుంది. మిషన్ సుదర్శన్ చక్ర దేశ రక్షణలో కీలక పాత్ర పోషించనుంది. రైల్వే స్టేషన్లు, ఆసుపత్రులు ప్రార్ధనా స్థలాలు సహా దేశవ్యాప్తంగా ఉన్న అన్ని కీలక ప్రదేశాలను సురక్షితంగా ఉంచేలా మిషన్ సుదర్శన చక్ర కీలక పాత్ర పోషించనున్నట్లు తెలిపారు.

2



## ఈసీని మేనేజ్ చేస్తే.. అన్ని సీట్లే ఎందుకు వస్తాయి

- ఓట్లు గల్లంతు విషయంలో ఎన్నికల సంఘానికి, బీజేపీకి, ప్రధాని మోదీకి ఏం సంబంధమంటూ
- మోదీ పాలనకు ముందు పరిస్థితి.. ఆ తర్వాత ఏమిటనేది ప్రజలు చూస్తున్నారు
- రెండు రాజ్యాంగాలు అవసరం లేదంటూ శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ పోరాటం చేశారు
- ఈసీ చర్యలు తీసుకుంటుంది
- ఎన్నికల సంఘాన్ని తాము మేనేజ్ చేసేలా ఉంటే 240 ఎంపీ సీట్లకు ఎందుకు పరిమితమవుతాం


## మళ్లీ బానిసత్వంలోకి తెలంగాణ పోయింది

- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్
- మన స్వేచ్ఛా, స్వాతంత్ర్యాల కోసం బలిపీఠం ఎక్కిన వేలాది మంది త్యాగధనులకు, ఆనాటి నాయకత్వానికి వినమ్ర పూర్వక శ్రద్ధాంజలి
- 14 రాష్ట్రాలతో మొదలైన స్వతంత్ర భారతదేశ ప్రయాణం ఇవ్వాళ 28 రాష్ట్రాల వైవిధ్య భారతంగా విలసిల్లుతుంది
- అతి చిన్న వయసు కలిగిన తెలంగాణ రాష్ట్రం బీఆర్ఎస్ పాలనలో మొత్తం భారతదేశానికే ఆదర్శంగా నిలిచింది
- గాంధీ, నెహ్రూ, అంబేద్కర్ స్ఫూర్తితో కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ పోరాటం జరిపి రాష్ట్రాన్ని సాధించుకున్నాం



హైదరాబాద్

పంద్రాగస్టు సందర్భంగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కీలక వ్యాఖ్యలు చేశారు. తెలంగాణ మళ్లీ బానిసత్వంలోకి పోయిందని, తన స్వాతంత్రాన్ని, స్వేచ్ఛను కోల్పోయింది అని కేటీఆర్ పేర్కొన్నారు. తెలంగాణ భవన్‌లో జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో కేటీఆర్ పాల్గొని, జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. ఎన్నో కులాలు, ఎన్నో మతాలు, ఎన్నో భాషలు, ఎన్నో రాష్ట్రాలు కలిగి ఉన్న వైవిధ్య భారతానికి స్వాతంత్రం సిద్ధించి 79 ఏళ్లు అవుతున్న సందర్భంగా ప్రపంచ వ్యాప్తంగా ఉన్న - మిగతా 3లో



## మేఘ విస్ఫోటం.. శిథిలాల కింద 500 మందికి పైనే

- "కిశ్త్‌వాడ్‌లో చోటుచేసుకున్న క్లౌడ్ బరస్ట్‌లో 500 మందికి పైగా శిథిలాల కింద చిక్కుకున్నట్లు భావిస్తున్నా
- కొందరు అధికారులు ఈ సంఖ్య 1000 దాటొచ్చని చెబుతున్నారు.
- ఎంతో విలువైన ప్రాణాలను కాపాడేందుకు సహాయక చర్యలు కొనసాగుతున్నాయి
- అధికార నేషనల్ కాన్ఫరెన్స్ పార్టీ అధినేత ఫరూక్ అబ్దుల్లా

## అహింసా పద్ధతిలో మహాసంగ్రామం గెలిచాం

- సామాజికంగా, ఆర్థికంగా తెలంగాణ బలపడాలి
- స్వాతంత్ర్య పోరాటంతో ప్రపంచానికి సరికొత్త మార్గం చూపించాం
- గోల్కొండ కోటలో 79వ స్వాతంత్ర్య వేడుకల్లో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
- తెలంగాణను నెంబర్ వన్ రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నాము
- కులగణనతో వందేళ్ల కల నెరవేర్చాం
- పేదరిక నిర్మూలన కోసం కృషి చేస్తున్నాం
- సామాజికంగా, ఆర్థికంగా తెలంగాణ బలపడాలి
- సన్నబియ్యం పంపిణీతో పేదల కళ్లలో ఆనందం చూశాం




హైదరాబాద్

స్వాతంత్ర్య పోరాటంతో ప్రపంచానికి సరికొత్త మార్గం చూపించామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. అహింసా పద్ధతిలో మహాసంగ్రామం గెలిచామని పేర్కొన్నారు. శుక్రవారం హైదరాబాద్‌లోని గోల్కొండ కోటలో జరిగిన 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. ' పటిష్ట భారత్ కోసం నెహ్రూ ఎన్నో చర్యలు చేపట్టారు. నెహ్రూ హయాంలోనే దేశ ప్రగతికి బలమైన పునాదులు పడ్డాయి. పంచవర్ష ప్రణాళికతో దేశాన్ని తిరుగులేని శక్తిగా మార్చారు. తెలంగాణను నెంబర్ వన్ రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నాము. కులగణనతో వందేళ్ల కల నెరవేర్చాం. పేదరిక నిర్మూలన కోసం కృషి చేస్తున్నాం. సామాజికంగా, ఆర్థికంగా తెలంగాణ బలపడాలి. సన్నబియ్యం పంపిణీతో పేదల కళ్లలో ఆనందం చూశాం. వరంగల్‌లో ఇచ్చిన రైతు రుణమాఫీ హామీ నెరవేర్చాం. 25 లక్షల - మిగతా 3లో



## ధర్మస్థళ పుణ్యక్షేత్ర ప్రతిష్టను దెబ్బతీసేందుకు కుట్ర

- ధర్మస్థళ తవ్వకాలపై శివకుమార్ సంచలన వ్యాఖ్యలు
- త్వరలోనే నిజం నిలకడ మీద తెలుస్తుంది
- "నేను ఇప్పటికీ ధర్మస్థళ మంజునాథస్వామి భక్తుడినే
- ధర్మస్థల వీరేంద్రహెగ్డే చేసిన సేవలను గౌరవిస్తాం

## జూబ్లీహిల్స్ ఎన్నిక గులాబీకే మొగ్గు

- గతేడాది కూడా కంటోన్‌మెంట్‌కు ఉప ఎన్నిక జరిగింది
- ఇది కూడా బీఆర్ఎస్ స్థానమే. కానీ, ఉప ఎన్నికల్లో ఇక్కడ కాంగ్రెస్ గెలిచింది.
- జూబ్లీహిల్స్‌ను కూడా తన ఖాతాలో వేసుకోవాలని కాంగ్రెస్ చేస్తోంది. నిలబెట్టుకోవాలని బీఆర్ఎస్ ప్రయత్నిస్తోంది.
- తాజాగా మూడ్ ఆఫ్ ది పబ్లిక్ అండ్ పాపులేషన్ సంస్థ నిర్వహించిన సర్వేలో సంచలన విషయాలు వెలుగు చూశాయి
- ఈ సర్వే ప్రకారం, ప్రజల అభిప్రాయాలు, పాలక పార్టీపై సంతృప్తి, అభ్యర్థులు ఎవరే ఆసక్తిని చాలా మంది కనబర్చారు.

హైదరాబాద్

తెలంగాణలో త్వరలో మరో ఉప ఎన్నిక రాబోతోంది. జూబ్లీహిల్స్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ ఇటీవల అనారోగ్యంతో మరణించారు. దీంతో అక్కడ ఉప ఎన్నిక అనివార్యమైంది. గతేడాది కూడా కంటోన్మెంట్‌కు ఉప ఎన్నిక జరిగింది. - మిగతా 3లో




## 2019 లోక్‌సభ ఎన్నికల్లోనూ ఓట్ల చోరీ?!

- లోక్‌సభలో విపక్ష నేత మరింత స్వరం పెంచి 'ఈ చోరీ ఒక్క నియోజకవర్గానికే పరిమితం కాలేదని.. చాలా చోట్ల జరిగింది"
- 2019 లోక్‌సభ ఎన్నికల్లో అనుమానాస్పద రీతిలో అధికార పార్టీ కొన్ని సీట్లు గెల్చుకుందనేది ఆ ప్రొఫెసర్ వాదన.
- ఆ లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీ అనూహ్య విజయాలు చాలానే సాధించింది.

## ఘోర రోడ్డు ప్రమాదం

### 10 మంది యాత్రికులు దుర్మరణం



బరద్వాన్

పశ్చిమ బెంగాల్ రాష్ట్రంలో ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. యాత్రికులతో బిహార్ వెళుతున్న బస్సు.. రోడ్డు ప్రమాదానికి గురౌవడంతో 10 మంది దుర్మరణం చెందారు. ఈ ఘటనలో 35 మందికి గాయాలు కాగా, పలువురి పరిస్థితి విషమంగా ఉంది. యాత్రికులతో బిహార్ వెళుతున్న బస్సు పశ్చిమ బెంగాల్ రాష్ట్రంలో బరద్వాన్ జిల్లాలో ఆగి ఉన్న ట్రక్కును ఢీకొట్టింది. నేషనల్ హైవే 19పై రోడ్డు ప్రక్కన ఆపి ఉంచిన ట్రక్కును బస్సు డ్రైవర్ గమనించకపోవడంతో ఈ ప్రమాదం జరిగింది. నాలా ఫెర్రీ ఘాట్ వద్ద వేగంగా వెళ్తున్న బస్సు ఒక్కసారి ట్రక్కును ఢీకొట్టడంతో 10 మంది అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. గాయపడిన వారిని స్థానిక ఆస్పత్రులకు తరలించి చికిత్స అందిస్తున్నారు. ఈ ఘటనపై పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

# దేశానికి రక్షణగా.. శ్రీకృష్ణుడి స్ఫూర్తితో 'మిషన్ సుదర్శన్ చక్ర'

**న్యూఢిల్లీ :** రక్షణ విషయంలో కేంద్ర ప్రభుత్వం ఓ కీలక నిర్ణయం తీసుకొంది. భారత్‌ను ఎలాంటి ముప్పు నుంచైనా రక్షించేందుకు వీలుగా మిషన్ సుదర్శన్ చక్రను ప్రధాని మోదీ ప్రకటించారు. వచ్చే పదేళ్లలో దేశీయ సాంకేతికతతో అభివృద్ధి చేయనున్న ఈ వ్యవస్థ కీలక ప్రదేశాలను కాపాడనుంది. ప్రతి పౌరుడు దీని కింద సురక్షితంగా ఉన్నట్లు భావిస్తారని ప్రధాని భరోసా ఇచ్చారు. మహాభారతంలోని శ్రీ కృష్ణుడి స్ఫూర్తితో ఈ నిర్ణయం తీసుకొన్నట్లు పేర్కొన్నారు. ప్రస్తుత కాలంలో దేశంలోని కీలకమైన మౌలిక వసతులను ముప్పు నుంచి రక్షించాల్సిన అవసరం ఉందన్నారు. దేశంలో సాంకేతికత అభివృద్ధి విదేశాలపై ఆధారపడటాన్ని గణనీయంగా తగ్గిస్తోందన్నారు. 2008 ముంబయి దాడులు సమీకృత భద్రతా ప్రణాళిక అవసరాలను పెంచాయన్నారు. దేశంపై దాడులు జరిగినప్పుడు మాత్రమే స్పందించేలా కాకుండా.. ముందే సంసిద్ధతతో ఉండాలన్నారు. పదేళ్ల క్రితం రక్షణరంగంలో స్వయంసమృద్ధిపై మన దేశం దృష్టిపెట్టిందని.. ఇప్పుడు దాని ఫలితాలను చూస్తోందని ప్రధాని మోదీ తెలిపారు. ప్రసంగం ముగిసిన అనంతరం ఆయన ఈ కార్యక్రమంలో పాల్గొన్న బాలలను కలిశారు. సుదర్శన్ చక్రను బహుళ అంచెల భద్రతా వ్యవస్థగా భావిస్తున్నారు. అత్యాధునిక నిఘా, సైబర్, పలు కీలక ప్రదేశాల రక్షణలు ఇందులో ఉండనున్నాయి. దీనిలో ప్రభుత్వ రక్షణ పరిశోధన సంస్థలు, ప్రైవేటు కంపెనీల భాగస్వామ్యం ఉండనుంది. ఆత్మనిర్భర్ భారత్ కార్యక్రమాన్ని ముందుకుతీసుకెళ్లేలా ఇది ఉండనుంది. ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా పెరుగుతున్న సైబర్, హైబ్రీడ్ యుద్ధ తంత్రాలు, వెన్నుపోటు వ్యూహాల అమలు పెరుగుతున్న నేపథ్యంలో ప్రధాని ప్రకటన రావడం గమనార్హం.



**ప్రధాని ప్రసంగంలోకి కీలక అంశాలు..**

"దేశంలో హైపవర్డ్ డెమోగ్రఫీ మిషన్‌ను అమలుచేయనున్నాం. దేశంలో అవకాశాలు చొరబాటుదారులు లాక్కోకుండా చూడటమే దీని లక్ష్యం. ముఖ్యంగా ఆదివాసీల భూములను చొరబాటుదారులు లక్ష్యంగా చేసుకొంటున్నారు. ఇకపై వారి ఆటలు సాగనీయం"

"రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ 100 ఏళ్లుగా దేశానికి సేవ చేస్తోంది. వారి అంకితభావానికి నా సెల్యూట్"

"తూర్పు భారత్‌లో ప్రదేశాలను దేశంలోని మిగిలిన భాగాలతో సమానంగా అభివృద్ధి చేస్తాం"

"మన రైతులకు వ్యతిరేకంగా ఉండే ఎలాంటి విధానాలకైనా నేను ఓ గోడలా అడ్డం పడతాను"

"ప్రధానమంత్రి వికసిత్ భారత్ రోజ్‌గార్ యోజన కింద ప్రైవేటు రంగంలో మొదటి ఉద్యోగం తెచ్చుకొన్నవారికి రూ. 15,000 అందజేస్తాం"

"మన వ్యాపారులు దేశీయ ఉత్పత్తులను బోర్డులపై రాసి ప్రదర్శించాలని కోరుకుంటున్నాను"

"సముద్రంలో సహజవనరులు, గ్యాస్, చమురు అన్వేషణకు వీలుగా నేషనల్ డీప్ వాటర్ ఎక్స్‌ప్లోరేషన్ మిషన్ ప్రారంభించనున్నాం"

"శుభాంశు శుక్లా అంతరిక్ష యాత్ర దేశానికి గర్వకారణం. గగన్‌యాన్ మిషన్ కోసం భారత్ వేగంగా సిద్ధం అవుతోంది. భవిష్యత్తులో సొంతంగా స్పేస్ స్టేషన్ కూడా ఏర్పాటుచేసేందుకు ప్లాన్ చేస్తోంది"

ప్రపంచ మార్కెట్‌ను పాలించాలి.. టారిఫ్‌ల వేళ మోదీ కీలక వ్యాఖ్యలు

దేశవ్యాప్తంగా ప్రజలు 79వ స్వాతంత్ర్య వేడుకలు జరుపుకుంటున్నారు. ఈసందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ ఎర్రకోటపై జాతీయజెండాను ఆవిష్కరించారు. అమెరికా సుంకాల బెదిరింపుల నేపథ్యంలో పౌరులను ఉద్దేశిస్తూ మోదీ కీలక వ్యాఖ్యలు చేశారు. నాణ్యమైన ఉత్పత్తులతో ప్రపంచ మార్కెట్‌లో మన సామర్థ్యం నిరూపించుకోవాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. 'చరిత్రను లిఖించాల్సిన సమయం ఇది. మనం ప్రపంచ మార్కెట్‌ను పాలించాలి. ఉత్పత్తి ఖర్చులను తగ్గించుకోవాలి. నాణ్యమైన ఉత్పత్తులతో ప్రపంచ మార్కెట్‌లో మన సామర్థ్యం నిరూపించుకోవాల్సిన సమయం ఆసన్నమైంది. తక్కువ ధర, అధిక నాణ్యత అని లక్ష్యంగా పెట్టుకోవాలి. ఆర్థిక స్వార్థం పెరుగుతోంది. మన లక్ష్యాలను చేరుకోవడానికి ముందుకుసాగాల్సిన సమయం ఇది' అని మోదీ పేర్కొన్నారు. మన శక్తిని ఇతరులను తక్కువ చేసి మాట్లాడటంలో వృథా చేయకూడదని సూచించారు. మనల్ని మనం బలోపేతం చేసుకోవడంపై దృష్టిసారించాలన్నారు. దేశంలోని వ్యాపారులు, దుకాణదారులు స్వదేశీ ఉత్పత్తుల అమ్మకాలపై దృష్టిపెట్టాలన్నారు. ప్రపంచం మన పురోగతిని గమనిస్తుందన్నారు. ప్రభుత్వ విధానాలతో మార్పులు అవసరమైతే తెలియజేయాలని పిలుపునిచ్చారు. రైతు వ్యతిరేక విధానాలను సహించేది లేదన్నారు. రైతులు మన ఆర్థిక వ్యవస్థకు ఎంతో తోడ్పడతారన్న మోదీ.. అన్ని సందర్భాల్లో వారికి అండగా నిలబడతానని హామీ ఇచ్చారు.

**అణు ఇంధనంలో ప్రైవేటు పెట్టుబడులు**

ఇంధనం విషయంలోనూ దేశాన్ని స్వయంసమృద్ధి వైపు నడిపించాల్సి ఉందని మోదీ పేర్కొన్నారు. సోలార్, గ్రీన్ హైడ్రోజన్ వైపు దేశం నడవాల్సి ఉందన్నారు. అణుఇంధనం వైపు కూడా దేశం వేగంగా అడుగులు వేస్తోందని తెలిపారు. అణు విద్యుత్‌లో ప్రైవేటు పెట్టుబడులను కూడా ఆహ్వానిస్తున్నట్లు వెల్లడించారు. డీజిల్, పెట్రోల్ దిగుమతులపై రూ.లక్షల కోట్లు ఖర్చు చేస్తున్నామని, కొత్త ఇంధనాల అభివృద్ధితో పెట్రోలియం దిగుమతులు తగ్గించాలనేది లక్ష్యమన్నారు. దిగుమతులు తగ్గితే స్వయంసమృద్ధి సాధ్యమని, నేడు ప్రపంచమంతా కీలక ఖనిజాల చుట్టే తిరుగుతోందన్నారు.

**స్వాతంత్ర్య ప్రసంగాల్లో.. మోదీ మరో రికార్డు**

79వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ప్రధాని మోదీ అరుదైన రికార్డు సొంతం చేసుకున్నారు. అత్యధిక సమయం స్వాతంత్ర్య దినోత్సవ ప్రసంగం చేసిన ప్రధానిగా మోదీ ఘనత సాధించారు. ఈ రోజు జాతీయ జెండాను ఆవిష్కరించిన అనంతరం.. 103 నిమిషాల పాటు ఏకధాటిగా ప్రసంగించారు. గతేడాది ఇదే రోజున 98 నిమిషాల పాటు మాట్లాడారు.

**దేశ యువత కోసం రూ.లక్ష కోట్లతో కొత్త పథకం**

దేశ యువత కోసం రూ.లక్ష కోట్లతో కొత్త ప్రణాళిక రూపొందించినట్లు ప్రధాని మోదీ పేర్కొన్నారు. ప్రధానమంత్రి వికసిత్ భారత్ రోజ్‌గార్ యోజన కింద అమలుచేయనున్నామని చెప్పారు. 79వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఎర్రకోట వేదికగా జాతినుద్దేశించి ప్రసంగించిన ప్రధాని.. ప్రైవేటు కంపెనీల్లో కొత్తగా చేరే ఉద్యోగులకు ప్రభుత్వం తరపున నెలకు రూ. 15వేలు అందించనున్నట్లు చెప్పారు.

**ఒకప్పుడు తిండిగింజల కోసం..**

"అనేక సవాళ్లు ఎదుర్కొన్న భారత్.. నేడు స్వయంసమృద్ధి దిశగా నడుస్తోంది. తిండిగింజల కోసం ఇబ్బందిపడిన దేశం.. నేడు ప్రపంచానికి ఎగుమతి చేస్తోంది. ప్రతి రంగంలోనూ స్వయంసమృద్ధి వైపు అడుగులు వేస్తోన్న భారత్, ఎన్ని ఇబ్బందులొచ్చినా వెనకడుగు వేసేదే లేదు" అని పీఎం స్పష్టం చేశారు.

**త్వరలో మేడ్ ఇన్ ఇండియా చిప్‌లు**

"స్వయంసమృద్ధి అంటే డాలర్లు, పౌండ్లు కాదు. సమున్నతంగా నిలబడటం. ఎగుమతి, దిగుమతులు, ఆదాయ వ్యయాలే స్వయంసమృద్ధి కాదు. మేకిన్ ఇండియా ఏంటో ఆపరేషన్ సిందూర్ చాటి చెప్పింది. భారత్‌లో తయారీ నినాదం రక్షణరంగంలో మిషన్ మోడ్‌లో పనిచేస్తోంది. భారత్ సమున్నత శక్తిగా ఎదుగుతోంది. ఇవాళ ప్రపంచం భారత్‌ను విస్మరించలేదు. టెక్నాలజీ కోసమో, సాయం కోసమో భారత్ ప్రపంచాన్ని అర్థించట్లేదు. సెమీ కండక్టర్లు సహా అనేక విషయాల్లో సొంత కాళ్లపై నిలబడుతోంది. 50-60 ఏళ్ల క్రితమే వీటి తయారీ ఆలోచన ఉంది. త్వరలో మేడ్ ఇన్ ఇండియా చిప్‌లు మార్కెట్‌ను ముంచెత్తనున్నాయి" అని మోదీ వివరించారు.

**జీఎస్టీలో కొత్త తరం సంస్కరణలు**

"అన్ని రంగాల్లో సంస్కరణలు తెస్తున్నాం. జీఎస్టీపై రాష్ట్రాలతో చర్చించి మార్పులు, చేర్పులు చేస్తున్నాం. జీఎస్టీలో కొత్త తరం సంస్కరణలు దీపావళి లోపు వస్తాయి. సామాన్యులకు కొత్త జీఎస్టీ సంస్కరణలు దీపావళి కానుకగా ఇస్తాం. సామాన్యులపై భారాన్ని తగ్గించేలా చర్యలు తీసుకుంటున్నాం" అని మోదీ పేర్కొన్నారు.

**సింధూ జలాలపై చర్చల ప్రసక్తే లేదు..**
**ఎర్రకోట వేదికగా ప్రధాని మోదీ**

ఎన్నో త్యాగాల ఫలితమే స్వాతంత్ర్య దినోత్సవమని ప్రధాని మోదీ పేర్కొన్నారు. ఇది 140 కోట్ల మంది సంకల్ప పండుగ అన్న ఆయన.. ప్రతి ఇంటిపై మువ్వన్నెల జెండా ఎగిరే సమయమన్నారు. ఎర్రకోటపై వరుసగా 12వ సారి జాతీయజెండా ఎగురవేసిన అనంతరం జాతినుద్దేశించి ప్రసంగించిన మోదీ.. సమైక్య భావనతో దేశం ఉప్పొంగే సమయం ఇది అని అన్నారు.

**ఆపరేషన్ సిందూర్‌తో సమాధానం..**

"ఉగ్రవాదం మానవాళి మనుగడకే ముప్పు. పహల్గాంలో మతం పేరుతో దాడి చేసిన ఉగ్రవాదులకు గట్టి గుణపాఠం చెప్పాం. యావత్ దేశం ఆగ్రహంతో రగిలిపోయింది. దానికి సమాధానంగానే ఆపరేషన్ సిందూర్ చేపట్టి శత్రువును ఊహించని రీతిలో దెబ్బకొట్టాం. శత్రుమూకలను ఎప్పుడు ఎలా మట్టుబెట్టాలో సైన్యం నిర్ణయిస్తుంది. లక్ష్యం, సమయం ఎంచుకునే స్వేచ్ఛ త్రివిధ దళాలకే ఇచ్చాం. అణుబాంబు బెదిరింపులకు భారత్ భయపడదనే విషయాన్ని తేల్చి చెప్పాం. నీరు, రక్తం కలిసి ప్రవహించవని మళ్లీ చెబుతున్నా. సింధూ జలాల ఒప్పందంపై మరో మాట లేదు. వాటిని భారత భూభాగానికి మళ్లించాలన్న ఆలోచనలో మార్పు లేదు. నీటి కొరత ఉన్న ప్రాంతాలకు వాటిని తరలిస్తాం. వాటిపై సంపూర్ణాధికారం భారత్‌ది, భారత రైతులది మాత్రమే. ఆ ఒప్పందం పునరుద్ధరణ ఇక ఎప్పటికీ జరగదు. దీనిపై ఎప్పటికీ చర్చల ప్రసక్తే లేదు" అని ఎర్రకోట వేదికగా పాకిస్థాన్‌కు ప్రధాని మోదీ స్పష్టంచేశారు.

# ధర్మస్థళ పుణ్యక్షేత్ర ప్రతిష్టను దెబ్బతీసేందుకు కుట్ర

దేశవ్యాప్తంగా తీవ్రచర్చనీయాంశంగా మారిన సామూహిక ఖననం కేసుపై కర్ణాటక డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ సంచలన వ్యాఖ్యలు చేశారు. విపక్షాల తీవ్ర విమర్శల నేపథ్యంలో ఆయన స్పందించారు. ధర్మస్థళ పుణ్యక్షేత్ర ప్రతిష్టను దెబ్బతీసేందుకు కుట్ర జరుగుతోందని, త్వరలోనే నిజం నిలకడ మీద తెలుస్తుందని అన్నారాయన. ధర్మస్థళలో రెండు దశాబ్దాల కిందట.. హత్యలు, అత్యాచారాలు జరిగాయని, వందల సంఖ్యలో మృతదేహాలను గుట్టుచప్పుడు కాకుండా ఖననం చేశారని ఓ వ్యక్తి ముందుకు వచ్చిన సంగతి తెలిసిందే. ఆ క్షేత్రంలో మాజీ పారిశుద్ధ్య కార్మికుడిగా చెబుతున్న ఆ 61 ఏళ్ల వ్యక్తి ఆరోపణల నేపథ్యంలో.. ప్రభుత్వం సిట్‌ను ఏర్పాటు చేయించి అతను చూపించిన చోటల్లా తవ్వకాలు జరిపిస్తోంది. అయితే.. ఈ వ్యవహారంపై ప్రతిపక్ష బీజేపీ తీవ్ర విమర్శలు, ఆరోపణలకు దిగడంతో.. డిప్యూటీ సీఎం శివకుమార్ స్పందించారు. సిట్ దర్యాప్తుపై తనకు నమ్మకం ఉందని, త్వరలోనే ధర్మస్థళపై జరుగుతున్న కుట్ర బయటకు వస్తుందని, ఆ ఆరోపణలు రుజువుకాని పక్షంలో కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ముఖ్యమంత్రి సిద్ధరామయ్య కూడా తనతో ఇదే విషయాన్ని స్పష్టం చేశారని శివకుమార్ వెల్లడించారు. అయితే.. "నేను ఇప్పటికీ ధర్మస్థళ మంజునాథస్వామి భక్తుడినే. ధర్మస్థల వీరేంద్రహెగ్డే చేసిన సేవలను గౌరవిస్తాం. భక్తునికి-దేవునికి ఉన్న సంబంధానికి మనం భంగం కలిగించరాదు. అలాగని నేనేం ధర్మస్థళకు అనుకూలంగానో, వ్యతిరేకంగానో మాట్లాడడం లేదు. చట్టానికి ఎవరూ అతీతులు కారని.. చట్టం తన పని తాను చేసుకుపోతుందనే విషయాన్ని గుర్తు చేస్తున్నా. ఒకవేళ ధర్మస్థళపై నిజంగా కుట్ర జరిగి ఉంటే విచారణలో బయటపడుతుంది. తప్పు ఎవరు చేసినా శిక్ష అనుభవించక తప్పదు. ప్రతిపక్షాల ఆరోపణల నేపథ్యంలో.. ఈ అంశంపై



హోం మంత్రి పరమేశ్వర సోమవారం కర్ణాటక అసెంబ్లీలో స్పష్టమైన ప్రకటన చేస్తారు" అని శివకుమార్ వెల్లడించారు. గురువారం ధర్మస్థళ తవ్వకాలపై అసెంబ్లీలో హోంమంత్రి పరమేశ్వర్ మాట్లాడారు. "ఫిర్యాదు ప్రకారం పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు, ఆ ప్రాంత ప్రజల డిమాండ్ మేరకు జూన్ 19 సిట్ ను ఏర్పాటుచేసి విచారణకు ఆదేశించాం. ఇది పూర్తి కావడానికి కాలపరిమితి ఉంటుంది. ఈలోపు సిట్ దర్యాప్తునకు భంగం కలిగించేలా వ్యవహరించకూడదని భావిస్తున్నాం" అని అన్నారాయన. 1995-2014 మధ్య తాను పని చేస్తున్న సమయంలో ధర్మస్థళ ఆలయ నిర్వాహకుల ఆదేశాల మేరకు తానే స్వయంగా ఆ మృతదేహాలను పాతిపెట్టినట్లు సదరు వ్యక్తి చెబుతున్నాడు. అందులో మహిళలు, మైనర్ బాలికల మృతదేహాలు అధికంగా ఉన్నాయని, కొందరిపై లైంగిక దాడి జరిగినట్లు ఆనవాళ్లు కూడా ఉన్నాయని మెజిస్ట్రేట్ ముందు వాంగ్మూలం కూడా ఇచ్చాడు. ముసుగు ధరించిన ఆ వేగు ను.. 'భీమా'.. 'చిన్నయ్య'.. అని కర్ణాటక మీడియా వ్యవహ రిస్తోంది. విక్టిమ్ ప్రొటెక్షన్ కింద సిట్ అతనికి రక్షణ కల్పి స్తోంది కూడా. ఇప్పటిదాకా నేత్రావతి నదీ తీరం వెంబడి అతను చూపించిన చోట్లలో సిట్ తవ్వకాలు జరిపింది. అం దులో రెండు చోట్ల మాత్రమే అస్తిపంజరాలు బయటపడినట్లు తెలుస్తోంది. ఈ క్రమంలో తాజాగా ఓ జాతీయ మీడియాతో మాట్లాడుతూ.. ఆసక్తికరమైన విషయాలను వెల్లడించాడు ఆ వ్యక్తి. ఇదిలా ఉంటే.. తీవ్ర చర్చకు దారితీసిన ధర్మస్థలలో మృతదేహాల కోసం తవ్వకాల కేసులో గురువారం విధానసభ దద్దరిల్లింది. ధర్మస్థల మీద అసత్య ప్రచారం చేస్తున్న ప్రభుత్వం కూకటి వేళ్లతో కూలిపోతుందని బీజేపీ, జేడీఎస్ నాయకులు శాపాలు పెట్టారు. బీజేపీ ఎమ్మెల్యే సునీల్‌కుమార్ మాట్లాడుతూ.. "ఇటీవల గుర్తుతెలియని వ్యక్తి 10, 15 ఏళ్ల క్రితం ధర్మస్థల లో వందలాది మృతదేహాలను పూడ్చిపెట్టానని చెప్పడం ద్వారా పవిత్ర ధర్మక్షేత్రానికి చెడ్డపేరు తెచ్చేవిధంగా కుట్ర జరుగుతోంది. అస్థికల కోసం తవ్వకాలంటూ హిందూ ధార్మిక కేంద్రాలపై జరుగుతున్న అసత్య ప్రచారం సహించడం సాధ్యం కాదు. ప్రభుత్వం ఈ విషయంలో జాగ్రత్త వహించాలి. ప్రజలు ఆవేశం చెంది పోరాటం చేసే స్థితి తీసుకురాకూడదు. ప్రభుత్వం ఏం చేస్తోంది? ఇది దర్యాప్తా, హిందూ పుణ్యక్షేత్రంపై జరుగుతున్న కుట్రలో అసత్య ప్రచారంలో కాంగ్రెస్ యూట్యూబర్లు, ఇతర మతస్తుల చేతిలో కీలుబొమ్మగా మారుతోందా?" అని ధ్వజమెత్తారు. ఈ క్రమంలో సిట్ దర్యాప్తు చేయడంపై తమకు ఎలాంటి అభ్యంతరం లేదని.. అలాగని ధర్మస్థళను టార్గెట్ చేయడం సరికాదన్నారు. గుర్తుతెలియని వ్యక్తి మాటలు విని గుంతలు తవ్వే పనిచేస్తున్నారని, ధర్మస్థల పవిత్రతను కాపాడటానికి చర్యలు తీసుకోవాలన్నారు. ఇన్ని రోజులు ఎన్ని గుంతలు తవ్వారు, ఎన్ని అస్థిపంజరాలు దొరికాయి అనేది చెప్పాలని సునీల్‌కుమార్ డిమాండ్ చేశారు. ఈ నేపథ్యంలో సోమవారం ఈ అంశంపై ప్రభుత్వం స్పష్టమైన ప్రకటన చేసే అవకాశం కనిపిస్తోంది.

## మేఘ విస్ఫోటం..
## శిథిలాల కింద 500 మందికి పైనే



**ఇంటర్నెట్ డెస్క్:** జమ్మూకశ్మీర్‌లోని కిశ్త్‌వాడ్‌లో మేఘ విస్ఫోటం (క్లౌడ్ బరస్ట్) విలయం సృష్టించిన విషయం తెలిసిందే. అక్కడ సహాయక చర్యలు యుద్ధప్రాతిపదికన కొనసాగుతున్నాయి. ఆకస్మిక వరదలతో 60 మంది ప్రాణాలు కోల్పోగా.. 100 మందికి పైగా గాయపడ్డారు. ఈ ఘటనలో 500 మందికి పైగా గల్లంతైనట్లు అధికార నేషనల్ కాన్ఫరెన్స్ పార్టీ అధినేత ఫరూక్ అబ్దుల్లా వెల్లడించారు. "కిశ్త్‌వాడ్‌లో చోటుచేసుకున్న క్లౌడ్ బరస్ట్ లో 500 మందికి పైగా శిథిలాల కింద చిక్కుకున్నట్లు భావిస్తున్నా. కొందరు అధికారులు ఈ సంఖ్య 1000 దాటొచ్చని చెబుతున్నారు. ఇది తీవ్ర విషాదకరమైన క్షణం" అన్నారు. గతేడాది అక్టోబర్‌లో జమ్మూకశ్మీర్ సీఎంగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం తొలిసారి జరుగుతున్న స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ఒమర్ అబ్దుల్లా ప్రసంగించారు. ఈ విపత్తులో ఆత్మీయులను కోల్పోయిన వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఎంతో విలువైన ప్రాణాలను కాపాడేందుకు సహాయక చర్యలు కొనసాగుతున్నాయని చెప్పారు. జమ్మూకశ్మీర్ కొండల్లో మేఘ విస్ఫోటం (క్లౌడ్ బరస్ట్) బీభత్సం సృష్టించింది. మచైల్ మాతా దేవి దర్శనానికి వెళ్తున్న యాత్రికులపై విరుచుకుపడింది. ఒక్కసారిగా వచ్చి పడిన ఆకస్మిక వరదతో 60 మంది ప్రాణాలు కోల్పోయారు. చాలామంది గల్లంతయ్యారు. చనిపోయిన వారిలో ఇద్దరు సీఐఎస్ఎఫ్ సిబ్బంది ఉన్నారు. ఈ ఘటన నేపథ్యంలో ప్రధాని నరేంద్ర మోదీ ఫోన్ చేసి తనతో మాట్లాడారని, ఘటనా స్థలంలో పరిస్థితులు, కొనసాగుతోన్న సహాయక చర్యల గురించి ఆయనకు వివరించానని సీఎం ఒమర్ అబ్దుల్లా తెలిపారు. ఈ క్లౌడ్ బరస్ట్‌తో నష్టపోయిన వారికి సహకారం అందించిన కేంద్ర ప్రభుత్వానికి ఆయన కృతజ్ఞతలు చెప్పారు. మరోవైపు, ఘటనా స్థలంలో పెద్ద ఎత్తున సహాయక ఆపరేషన్ కొనసాగుతోంది. ఎన్డీఆర్ఎఫ్, ఎస్‌డీఆర్ఎఫ్, పోలీసులు, సైన్యం, స్థానిక వాలంటీర్లు సైతం ఈ ఆపరేషన్‌లో పాల్గొన్నారు.

## కర్ణాటకపై కేంద్రం వివక్ష: సీఎం సిద్ధరామయ్య



**ఇంటర్నెట్ డెస్క్:** కర్ణాటకపై కేంద్రం వివక్ష ప్రదర్శిస్తోందని ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి సిద్ధరామయ్య ఆరోపించారు. 79వ స్వాతంత్ర్య దినోత్సవ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ నిధుల పంపిణీలో చిన్నచూపు చూస్తోందన్నారు. అందుకే తమ ప్రభుత్వం సొంతగా అభివృద్ధి మోడళ్లను అనుసరిస్తోందన్నారు. అంతేకాదు కాంగ్రెస్ ప్రభుత్వ గ్యారంటీ స్కీమ్‌లు ప్రపంచం దృష్టిని ఆకర్షించాయన్నారు. ఐరాస జనరల్ అసెంబ్లీ అధ్యక్షుడు ఫిలేమన్ యాంగ్ స్వయంగా ఇక్కడకు వచ్చి పథకాలను పరిశీలించారని గుర్తు చేశారు. కేంద్ర సంస్థలైన ఇన్‌కమ్ ట్యాక్స్ విభాగం, ఈడీ, సీబీఐ ప్రజాస్వామ్య విలువలకు అనుగుణంగా పనిచేయడంలేదని సిద్ధరామయ్య విమర్శించారు. ఈ విషయంపై బాధ్యతగల ప్రతి పౌరుడు తమ గొంతుక వినిపించాలన్నారు. దేశంలో 80 శాతం సంపద కేవలం 10 శాతం వ్యక్తుల గుప్పిటే ఉందని చాలా సంస్థల సర్వేలు వెల్లడిస్తున్నాయని సిద్ధరామయ్య గుర్తు చేశారు. వారు సమష్టిగా జీఎస్టీకి అందిస్తున్న మొత్తం 3 శాతం మాత్రమేనని విమర్శించారు. సాధారణ ప్రజలు 97 శాతం సమకూరుస్తున్నట్లు వెల్లడించారు. తమ గ్యారంటీ పథకాలు రాష్ట్ర ప్రజల ఆర్థిక చిత్రపటాన్ని మార్చేశాయన్నారు. కర్ణాటక నక్సల్ రహిత రాష్ట్రమని పేర్కొన్నారు. మాదక ద్రవ్యాల రహిత రాష్ట్రంగా చేసేందుకు సమష్టిగా పనిచేయాలని పిలుపునిచ్చారు.

# 2019 లోక్‌సభ ఎన్నికల్లోనూ ఓట్ల చోరీ?!

రాహుల్ గాంధీ ఆరోపణలు.. వాటిని తోసిపుచ్చుతూ ఎన్నికల సంఘం.. పరస్పర సవాళ్లతో దేశవ్యాప్తంగా ఓట్ల దొంగతనం అంశం తీవ్ర చర్చనీయాంగా మారింది. లోక్‌సభలో విపక్ష నేత మరింత స్వరం పెంచి 'ఈ చోరీ ఒక్క నియోజకవర్గానికే పరిమితం కాలేదని.. చాలా చోట్ల జరిగింది" అని అంటున్నారు. ఈ తరుణంలో 2019 లోక్‌సభ ఎన్నికల్లోనూ పలు నియోజకవర్గాల్లో 'ఓట్ చోరీ' జరిగిందంటూ ఓ ప్రొఫెసర్ చేసిన పరిశోధన మళ్లీ తెరపైకి వచ్చింది.

2019 లోక్‌సభ ఎన్నికల్లో అనుమానాస్పద రీతిలో అధికార పార్టీ కొన్ని సీట్లు గెల్చుకుందనేది ఆ ప్రొఫెసర్ వాదన. ఆయన పేరు సవ్యసాచి దాస్. హర్యానా అశోకా యూనివర్సిటీలో ఎకనామిక్స్ అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా పని చేస్తున్నారు. "ప్రపంచంలో అతిపెద్ద ప్రజాస్వామ్యంలో ప్రజాస్వామ్య వెనుకడుగు" పేరిట తన పరిశోధన పత్రాలను 2023లోనే ఆయన బయటపెట్టారు. ఆ సంచలన పరిశోధన సారాంశం ఏంటంటే.. ఆ లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీ అనూహ్య విజయాలు చాలానే సాధించింది. పోటీ తీవ్రంగా ఉన్న 59 స్థానాల్లో.. 41 స్థానాలను కైవసం చేసుకుంది. ఆ ఎన్నికలల్లో బీజేపీ తక్కువ మెజారిటీతో గెలిచిన నియోజకవర్గాల్లో ఓటర్ల వృద్ధి రేటు.. ఓడిన నియోజకవర్గాలతో పోల్చితే సగటున 5% తక్కువగా ఉంది. అందుకే దీనిని వ్యూహాత్మక డాటా మేనిప్యులేషన్‌కి సంకేతంగా సవ్యసాచి తన పరిశోధనల్లో పేర్కొన్నారు. అయితే.. అప్పటి ఓటర్ డాటా, పోలింగ్ సరళి ఆధారంగా




జరిగిన పరిశోధన లెక్క ప్రకారం.. బీజేపీకి ఆ 30 స్థానాలు మాత్రమే రావాల్సి ఉంది. అంటే ఆ అదనపు 11 స్థానాలు ఓట్ చోరీతోనే గెలిచిందని అనే గణాంకాలతో ఆయన ప్రస్తావించారు.

**ఓట్ చోరీ- ఇలా జరిగి ఉండొచ్చు..**

ఓటర్ డాటాను ఓ పద్ధతి ప్రకారం మేనిపులేషన్ చేయడం అంటే.. ఓటర్ జాబితా నుంచి పేర్లను తొలగించడం, అందునా ప్రత్యేకించి ముస్లిం ఓట్లను తొలగించడం, అలాగే.. పోలింగ్‌బూత్‌ల వద్ద ఓటింగ్ శాతం తగ్గించే చర్యలు తీసుకోవడం లాంటి అంశాలను ఆయన ప్రధానంగా ప్రస్తావించారు. ఇక ప్రత్యేకించి.. బీజేపీ పాలిత రాష్ట్రాల్లోనే ఇది జరిగిందనే విషయాన్ని పేర్కొన్నారు. బీజేపీ పాలిత రాష్ట్రాల్లోని ఎన్నికల కమిషన్ విడుదల చేసిన ఓటింగ్ శాతం డేటాలో అసమానతలు గణనీయంగా ఎక్కువగా కనిపించడాన్ని ప్రముఖంగా ప్రస్తావించారాయన. ఆ రాష్ట్రాల సివిల్ సర్వీస్ అధికారుల బలహీనమైన పర్యవేక్షణ వల్ల ఇది జరిగిందని "ప్రపంచంలో అతిపెద్ద ప్రజాస్వామ్యంలో ప్రజాస్వామ్య వెనుకడుగు" పరిశోధన పత్రం పేర్కొంది. ఈ మానిప్యులేషన్ ప్రభుత్వ ఏర్పాటును మార్చకపోయినా.. (బీజేపీకి మేజిక్ ఫిగర్ కంటే ఎక్కువే సీట్లే వచ్చాయి..) ప్రజాస్వామ్య నైతికతపై తీవ్రమైన ప్రశ్నలు లేవనెత్తిందని ప్రొఫెసర్ సవ్యసాచి ఆ నివేదికలో అభిప్రాయపడ్డారు. 2019 లోక్‌సభ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ 303 లోక్‌సభ సీట్లు గెలిచి సింగిల్ డిజిట్ అతిపెద్ద పార్టీగా అవతరించింది. మిత్రపక్షాల సీట్లతో కలిపి 353 కాగా.. రెండోసారి వరుసగా నరేంద్ర మోదీ నేతృత్వంలో ఎన్డీయే సర్కార్‌ను బీజేపీ ఏర్పాటు చేసింది. ఆ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ కేవలం 52 సీట్లతో సరిపెట్టుకుంది. కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ పేల్చిన ఆటంబాంబ్‌తో ఓట్ల దొంగతనం తీవ్ర చర్చనీయాంశంగా మారిన సంగతి తెలిసిందే. గతేడాది ఏడాది జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో(ప్రత్యేకించి కర్ణాటక మహదేవ్‌పురలో లక్ష నకిలీ ఓట్లు), మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో ఓటర్లను మోసం చేయడానికి బీజేపీతో ఎన్నికల కమిషన్‌తో కుమ్మక్కైందని..ఇప్పుడు బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో కూడా అదే వ్యూహాన్ని అమలు చేయడానికి ప్రయత్నిస్తోందని ఆయన ఆరోపిస్తున్నారు. అయితే.. 'ఓటు చోరీ' అనే పదాన్ని పదే పదే వినియోగించడాన్ని తప్పుపట్టిన ఈసీ.. ఆధారాలు చూపించాలని రాహుల్‌ను కోరుతోంది.

http://www.agnidharanews.com
అగ్నిధార
నిజాల నిప్పు కణిక

# అహింసా పద్ధతిలో మహాసంగ్రామం గెలిచాం

-మొదటిపేజీ తరువాయి
మంది రైతులను రుణ విముక్తులను చేశాం. రైతులకు క్వింటాల్‌పై 500 రూపాయలు బోనస్ ఇస్తున్నాం. ఏటా ఉచిత విద్యుత్ కోసం 16 వేల కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్నాం' అని అన్నారు.

### ఎస్సీ వర్గీకరణ చేసిన మొదటి రాష్ట్రం

సీఎం రేవంత్ తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ.. 'దేశంలో ఎస్సీ వర్గీకరణ చేసిన మొదటి రాష్ట్రం తెలంగాణ. సుప్రీంకోర్టు తీర్పునకు అనుగుణంగా రాష్ట్రంలోని ఎస్సీల్లో ఉన్న 59 ఉప కులాలను మూడు గ్రూపులుగా విభజించాం. గ్రూప్- 1 లో 15, గ్రూప్ -2 లో 18, గ్రూప్ -3 లో 26 కులాలను చేర్చాం. ప్రతి ఏటా ఫిబ్రవరి 4ను 'తెలంగాణ సోషల్ జస్టిస్ డే' గా జరుపుకోవాలని నిర్ణయించాం. మసకబారిన ఆరోగ్య శ్రీ పథకానికి పూర్వవైభవం తెచ్చాం. బాధ్యతలు స్వీకరించిన వెంటనే ఆరోగ్య శ్రీ పరిధిని రూ.5 నుండి 10 లక్షలకు పెంచాం. 27 ఎకరాల విస్తీర్ణంలో 2,700 కోట్ల రూపాయల వ్యయంతో నయా ఉస్మానియా ఆస్పత్రి భవన సముదాయాన్ని నిర్మిస్తున్నాం. రాష్ట్రంలో అనేక చోట్ల వైద్య విద్యా కళాశాలలు నిర్మిస్తున్నాం. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత వైద్యారోగ్య రంగంపై 16 వేల 521 కోట్ల రూపాయలు వ్యయం చేశాం. మహిళా ఉన్నతి–తెలంగాణ ప్రగతి అనే నినాదంతో కోటి మంది ఆడబిడ్డలను కోటీశ్వరులను చేయాలన్న లక్ష్యంతో మేం పని చేస్తున్నాం. బాధ్యతలు స్వీకరించిన 48 గంటల్లోనే మహాలక్ష్మి పథకం కింద ఆడబిడ్డలకు ఆర్టీసీలో ఉచిత రవాణా సౌకర్యాన్ని కల్పించాం. ఈ పథకం కింద ఆడబిడ్డలకు రూ.6790 కోట్లు ఆదా అయ్యింది. ఇటీవలే 200 కోట్ల జీరో టికెట్ల మైలురాయిని దాటడం మా విజయాలలో మరో మైలురాయి. రాష్ట్రంలో ఆడబిడ్డల సంక్షేమం, అభివృద్ధి కోసం మా ప్రభుత్వం మొత్తంగా 46,689 కోట్లు సమకూర్చింది. యువత తెలంగాణ శక్తికి ప్రతీక. గడచిన పదేళ్లలో యువతను మత్తుకు బానిసలను చేసే కుట్ర జరిగింది. ఆ కుట్రను మేం చేధించాం. ఇవ్వాళ తెలంగాణలో డ్రగ్స్ అనే మాట వినబడటానికి వీలు లేకుండా కఠినంగా వ్యవహరిస్తున్నాం.





ఈగల్ పేరుతో ఏర్పాటైన వ్యవస్థ రాష్ట్రం మూల మూలలా నిశితంగా నిఘా పెట్టింది. డ్రగ్స్ మాయగాళ్ల వెన్నులో వణుకు పుట్టిస్తోంది. 20 నెలల కాలంలో దాదాపు 60 వేల ఉద్యోగాలు భర్తీ చేశాం' అని అన్నారు.

### 'హైడ్రా' అవసరాన్ని హైదరాబాద్ గుర్తిస్తోంది

హైడ్రా.. హైదరాబాద్‌ను రక్షించే ఒక గొప్ప వ్యవస్థ అని ప్రశంసించారు. హైడ్రా అవసరాన్ని హైదరాబాద్ గుర్తిస్తోందన్నారు. రాజకీయ ప్రయోజనాల కోసం ప్రతిపక్షాలు హైడ్రాను అస్త్రంగా వాడుకుంటున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. 'హైదరాబాద్‌ను స్వచ్ఛమైన, శుభ్రమైన, సౌకర్యవంతమైన నగరంగా తీర్చిదిద్దాలని కాంగ్రెస్ ప్రభుత్వం భావిస్తోంది. ఆ ఆలోచన నుండి ఏర్పాటైనదే హైడ్రా వ్యవస్థ. బెంగళూరు, ముంబై, చెన్నై లాంటి నగరాలు వరదలతో చిన్నాభిన్నం అవుతున్నాయి. అలాంటి దుస్థితి హైదరాబాద్‌కు రాకూడదు అంటే చెరువుల ఆక్రమణ, అక్రమ నిర్మాణాలను నిరోధించాలి. ఆ ఉద్దేశంతోనే హైడ్రాను తీసుకువచ్చాం. ఇటీవలే ప్రత్యేక పోలీస్ స్టేషన్‌ను కూడా ఏర్పాటు చేశాం. ఇప్పటి వరకు హైడ్రా 13 పార్కులు, 20 సరస్సులను ఆక్రమణల నుంచి రక్షించింది. అంబర్‌పేట్ బతుకమ్మ కుంటను పునరుద్ధరించింది. 30వేల కోట్ల రూపాయల విలువైన ప్రభుత్వ భూములను కాపాడింది. రాజకీయ ప్రయోజనాల కోసం ప్రతిపక్షాలు హైడ్రాను అస్త్రంగా వాడుకుంటున్నాయి. అక్రమ నిర్మాణాల విషయంలో చర్యలు తీసుకోవడం, చెరువుల పునరుద్ధరణలో హైడ్రా సమర్థంగా పని చేస్తోంది. హైడ్రా అవసరాన్ని హైదరాబాద్ గుర్తిస్తోంది. హైడ్రా.. హైదరాబాద్‌ను రక్షించే ఒక గొప్ప వ్యవస్థ. ఆ వ్యవస్థను కాపాడుకుందామని నేను మీ అందరికి పిలుపునిస్తున్నా. అలాగే, శాంతి భద్రతలు ఒక రాష్ట్ర ప్రగతిలో కీలక పాత్ర పోషిస్తాయి అని అన్నారు. ఇదే సమయంలో మాకు విల్ ఉంది.. విజన్ ఉంది.. తెలంగాణ రైజింగ్–2047 మా విజన్. ఆ విజన్ నిజం చేసే మిషన్ ఈ ప్రభుత్వం తీసుకుంది. ప్రపంచ వేదికపై తెలంగాణను నెంబర్ వన్‌గా నిలబెట్టడమే మా విజన్. ఇందుకు ప్రజలందరి సహకారం, ఆశీర్వాదం అవసరం అని వ్యాఖ్యలు చేశారు.

# జూబ్లీహిల్స్ ఎన్నిక గులాబీకే మొగ్గు

-మొదటిపేజీ తరువాయి
ఇది కూడా బీఆర్ఎస్ స్థానమే. కానీ, ఉప ఎన్నికల్లో ఇక్కడ కాంగ్రెస్ గెలిచింది. ఈ నేపథ్యంలో జూబ్లీహిల్స్‌ను కూడా తన ఖాతాలో వేసుకోవాలని కాంగ్రెస్ చేస్తోంది. నిలబెట్టుకోవాలని బీఆర్ఎస్ ప్రయత్నిస్తోంది. ఈ నేపథ్యంలో తాజాగా మూడ్ ఆఫ్ ది పబ్లిక్ అండ్ పాపులేషన్ సంస్థ నిర్వహించిన సర్వేలో సంచలన విషయాలు వెలుగు చూశాయి. ఈ సర్వే ప్రకారం, ప్రజల అభిప్రాయాలు, పాలక పార్టీపై సంతృప్తి, అభ్యర్థులు ఎవరే ఆసక్తిని చాలా మంది కనబర్చారు.తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం గత 18 నెలలుగా అధికారంలో ఉంది. సర్వే ప్రకారం, రేవంత్ రెడ్డి పరిపాలన, సంక్షేమం, అభివృద్ధి విషయంలో 28.40% మంది మాత్రమే మద్దతు తెలిపారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు మహిళలకు రూ.2500, విద్యార్థులకు స్కూటీ, తులం బంగారం, రూ.4 వేల పెన్షన్, రూ.500 గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 2 లక్షల ఉద్యోగాలు, ఇందిరమ్మ ఇళ్లు అమలులో లోపాలు ఉన్నాయని ప్రజలు భావిస్తున్నారు. 'అప్పులు' అనే సాకుతో ఈ హామీలను నెరవేర్చడంలో విఫలమవుతున్నారని ఆరోపణలు ఉన్నాయి. జూబ్లీహిల్స్‌లో విద్యుత్ కోతలు, తాగునీటి కొరత, రోడ్ల గుంతలు, వీధి లైట్ల సమస్యలు, పారిశుద్ధ్య లోపాలు ప్రజల అసంతృప్తికి కారణాలుగా నిలుస్తున్నాయి.సర్వే ప్రకారం, జూబ్లీహిల్స్ ఎమ్మెల్యేగా మాగంటి సునీతమ్మకు 46.60% మంది మద్దతు తెలిపారు. దివంగత ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ కుటుంబ సభ్యురాలిగా సునీతమ్మకు సానుభూతి ఓట్లు లభించే అవకాశం ఉంది. గోపీనాథ్ గతంలో ఈ నియోజకవర్గంలో మూడుసార్లు విజయం సాధించడం, స్థానికంగా ఆయనకు ఉన్న పట్టు ఈ అనుకూలతకు కారణం.కాంగ్రెస్ నుంచి అజారుద్దీన్, నవీన్‌యాదవ్ టికెట్ ఆశిస్తున్నారు. ఈ సర్వేలో అజారుద్దీన్‌కు 22.72%, నవీన్ యాదవ్‌కు 15.90% మద్దతు లభించింది. అజారుద్దీన్‌కు ముస్లిం సామాజిక వర్గం నుంచి బలమైన మద్దతు ఉంది, అయితే నవీన్ యాదవ్ కుల, మత, పార్టీలకు అతీతంగా స్థానికంగా మంచి సంబంధాలు కలిగి ఉన్నారు. కాంగ్రెస్‌లోఇద్దరి మధ్య టికెట్ కోసం పోటీ ఉండటంతో కాంగ్రెస్ అభ్యర్థి ఎంపిక కీలకం కానుంది. బీజేపీ అభ్యర్థి లంకల దీపక్ రెడ్డికి 4.54% మద్దతు ఉండగా, 12.5% మంది తమ అభిప్రాయం వెల్లడించకపోవడం గమనార్హం.సర్వేలో 65.90% మంది బీఆర్ఎస్ మేనిఫెస్టో హామీలను అమలు చేయగల సామర్థ్యం కలిగి ఉందని భావించారు. కాంగ్రెస్‌కు 17.04%, బీజేపీకి 3.40% మద్దతు లభించగా, 13.65% మంది ఈ అంశంపై నిర్ణయానికి రాలేదు. బీఆర్ఎస్ పాలనలో సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేసిన నేపథ్యం ఈ అభిప్రాయానికి బలం చేకూర్చింది. కాంగ్రెస్ హామీలపై ప్రజల్లో నమ్మకం తగ్గడం ఈ ఫలితాల్లో స్పష్టమవుతోంది. ఇక పార్టీల పరంగా చూస్తే బీఆర్ఎస్‌కు 44.91%, కాంగ్రెస్‌కు 37.33% మద్దతు ఉంది. ఇతర పార్టీలకు 0.55%, నోటాకు 0.85% మద్దతు తెలిపారు. కానీ 13.02% మంది తమ అభిప్రాయాన్ని తెలపలేదు. బీఆర్ఎస్‌కు సానుభూతి ఓట్లు, గత పాలన ఘనతలు అనుకూల కారకాలుగా ఉన్నాయి. అయితే, కాంగ్రెస్ అధికారంలో ఉండటం, స్థానిక సమస్యల పరిష్కారంలో ప్రభుత్వ యంత్రాంగాన్ని ఉపయోగించుకునే అవకాశం దానికి బలం చేకూర్చుతోంది. ప్రజల్లో ఒక వర్గం 'అధికార పార్టీకి ఓటు వేస్తేనే సమస్యలు పరిష్కారమవుతాయి' అనే భావనలో ఉంది.

# గ్రామాల్లో యూరియా కష్టాలు

**మెదక్ :** పంటల సాగు ప్రారంభం నుంచే రైతులు ఎరువుల కోసం పడుతున్న ఇబ్బందులు అన్నీ ఇన్నీ కావు. యూరియా కోసం రైతులు పడుతున్న కష్టాలు ప్రభుత్వ నిర్లక్ష్యానికి అద్దం పడుతున్నాయి. సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం పాలమాకుల సహకార కేంద్రం వద్ద యూరియా కోసం రైతులు ప్రతి రోజు భారీగా సంఖ్యలో బారులు తీరుతున్నారు. నంగునూరు మండలంలో గత వానాకాలంలో 25,878 ఎకరాల్లో సాగు చేయగా, అప్పట్లో 2600 మెట్రిక్ టన్నుల యూరియా సరఫరా అయ్యింది. కానీ, ఈసారి 25,750 ఎకరాలకు సాగు అంచనా వేసి, 1800 మెట్రిక్ టన్నుల యూరియా అవసరమని వ్యవసాయ అధికారులు ప్రభుత్వానికి నివేదించారు. అయితే, ఇప్పటివరకు కేవలం 1100 మెట్రిక్ టన్నులు మాత్రమే నంగునూరు మండల కేంద్రానికి సరఫరా అయ్యింది.యూరియా సరఫరాలో ఎంత జాప్యం జరుగుతోందో స్పష్టమవుతోంది. రైతులకు సరిపడా యూరియాను సకాలంలో అందించకుండా, నిబంధనలతో ఇబ్బందులకు గురిచేయడంపై రైతులు తీవ్ర స్థాయిలో మండిపడుతున్నారు. నంగునూరు మండలంలో రైతులు యూరియా కోసం పడుతున్న పాట్లు జిల్లాలో చర్చనీయాంశంగా మారాయి. గతంలో యూరియా పంపిణీ ఇంతటి గందరగోళానికి దారితీయలేదని రైతులు గుర్తు చేసుకుంటున్నారు. నాటి కేసీఆర్ ప్రభుత్వం రైతుల అవసరాలను గుర్తించి, యూరియాను నేరుగా ఇంటికే సరఫరా చేసేదని, ఇప్పుడు అలాంటి పరిస్థితులు లేకపోవడంపై రైతులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.యూరియా పంపిణీలో ప్రభుత్వం ఓటీపీ విధానం మాకు తలనొప్పిగా మారింది. బస్తాలు మాకు నేరుగా ఇవ్వకుండా, ఓటీపీ విధానం ద్వారా ఇస్తున్నారు. ఒక్కరికి సుమారు 20 నిమిషాల సమయం పడుతుంది. చాలా సందర్భాల్లో సర్వర్ పనిచేయకపోవడం వల్ల గంటల తరబడి ఎదురుచూడాల్సి వస్తుంది. ఓటిపి విధానం తక్షణమే రద్దు చేయాలి.

పిల్లి కలవ్వ, రైతు, కోనాయిపల్లి. గడిచిన 10 సంవత్సరాలలో పొలం పనులు వదిలి ఎరువుల కోసం పరుగులు పెట్టాల్సిన అవసరం ఉండేది కాదు. ఏ ఇబ్బంది లేకుండా సకాలంలో



యూరియా దొరికేది, అందుకే పంటలు కూడా మంచిగ పండేవి. యూరియా మస్తుగ దొరికేది. ఇప్పుడు ఎరువుల కోసం ఎంత తిరిగినా దొరకతలేవు. నాటి ప్రభుత్వం మంచిగ చేసేది, ఇప్పుడైతే మమ్మల్ని మస్తు బాధ పెడుతున్నారు.యూరియా దళారులకు చేరోద్దని ఉద్దేశంతో ఓటీపీ విధానం ప్రభుత్వం అమలు చేసింది. ఈసారి అగ్రికల్చర్ కి మాత్రమే 1800 మెట్రిక్ టన్నుల యూరియా నివేదిక పంపించాం. మండలంలో ప్రస్తుతానికి వరి 18,500 ఎకరాల్లో సాగు చేశారు.రైతులు యూరియా వినియోగంపై స్పష్టమైన సమాచారం కోసం ఒక పాస్ బుక్కు రెండు యూరియా సంచులు మాత్రమే ఇవ్వాలని ఆదేశాలున్నాయి. యూరియా ఏ రోజు వస్తుందని ఒక రోజు ముందస్తుగానే రైతులకు సమాచారం అందిస్తున్నాము. యూరియా నిల్వ లేకుండా రైతులకు వెంటనే సరఫరా చేస్తున్నాము.

## తెలంగాణ మళ్లీ బానిసత్వంలోకి పోయింది



-మొదటిపేజీ తరువాయి
భారతీయులందరికీ పార్టీ అధ్యక్షులు కేసీఆర్ తరపున బీఆర్ఎస్ తరపున హృదయపూర్వకంగా స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు. మన స్వేచ్ఛా, స్వాతంత్ర్యాల కోసం బలిపీఠం ఎక్కిన వేలాది మంది త్యాగధనులకు, ఆనాటి నాయకత్వానికి వినమ్ర పూర్వక శ్రద్ధాంజలి. 14 రాష్ట్రాలతో మొదలైన స్వతంత్ర భారతదేశ ప్రయాణం ఇవ్వాళ 28 రాష్ట్రాల వైవిధ్య భారతంగా విలసిల్లుతుంది అని కేటీఆర్ పేర్కొన్నారు. అతి చిన్న వయసు కలిగిన తెలంగాణ రాష్ట్రం బీఆర్ఎస్ పాలనలో మొత్తం భారతదేశానికే ఆదర్శంగా నిలిచింది. గాంధీ, నెహ్రూ, అంబేద్కర్ స్ఫూర్తితో కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ పోరాటం జరిపి రాష్ట్రాన్ని సాధించుకున్నాం. అభివృద్ధి, సంక్షేమం, తలసరి ఆదాయం, వ్యవసాయ విస్తరణలో అద్భుత విజయాలను సాధించి.. జై జవాన్ జై కిసాన్ అనే నినాదాన్ని కేసీఆర్ నాయకత్వం నిజం చేసింది. ఎక్కడో 14 స్థానంలో ఉన్న తెలంగాణ 10 ఏళ్లలోనే పంజాబ్, హర్యానాను వెనక్కి నెట్టి ధాన్యం ఉత్పత్తిలో అగ్రభాగాన చేరడానికి రైతును రాజునే చేయాలన్న కేసీఆర్ సంకల్పమే కారణం అని పేర్కొన్నారు. ఐటీ రంగం, పరిశ్రమలు, పట్టణాభివృద్ధి, పల్లె ప్రగతి, పేద వారికి సంక్షేమ కార్యక్రమాలు ఇలా ఏ రంగం తీసుకున్న పదేళ్లలో భారత దేశానికే లైట్ హౌజ్‌లాగా తెలంగాణ నిలబడ్డది. 20 నెలల కాంగ్రెస్ పాలన చూస్తుంటే బాధ కలుగుతుంది. రైతులు రాజు చేయాలన్న కేసీఆర్ తపన పక్కకు వెళ్లిపోయింది. స్వాతంత్ర దినోత్సవం వేళ యూరియా కోసం రైతులు చాంతాడంత లైన్లలో చెప్పులు పెట్టి క్యూ కడుతున్నారు. మళ్ళీ ఆనాటి పాత కాంగ్రెస్ రోజులను రేవంత్ రెడ్డి తీసుకొచ్చిండు. స్వాతంత్ర్యం అంటే సొంతంగా పరిపాలించుకోవడమే కాదు ఆత్మగౌరవంతో బతకడం. కేసీఆర్ నాయకత్వంలో పదేళ్ల పాటు ఆత్మగౌరవంతోనే బతికాం. కానీ ఇవ్వాళ మళ్లీ ఢిల్లీ పాలన తెలంగాణ ప్రజల నెత్తి మీద రుద్దపడిందని కేటీఆర్ ధ్వజమెత్తారు. ఢిల్లీ కిరాయి పాలన మొదలైంది. ఢిల్లీ పార్టీల పెత్తనం తెలంగాణలో నడుస్తుంది. 51 సార్లు ఢిల్లీకి ముఖ్యమంత్రి అప్ అండ్ డౌన్ చేశారు. ప్రతి చిన్న పనికి కూడా ఢిల్లీ వైపే చూడాల్సిన దుస్థితి ఇవాళ తెలంగాణలో ఉంది. తెలంగాణ మళ్లీ బానిసత్వంలోకి పోయింది. తన స్వాతంత్రాన్ని, స్వేచ్ఛను కోల్పోయింది. సంక్షేమంలో, వ్యవసాయంలో వెనుకబడ్డది. ఐటీ, పరిశ్రమలు తరలిపోతున్నాయి, దానికి ఢిల్లీ పార్టీలైన బీజేపీ, కాంగ్రెస్ కారణం. స్వీయ రాజకీయ అస్తిత్వమే తెలంగాణకు శ్రీరామరక్ష అని పెద్దలు జయశంకర్ సార్ వేల సార్లు చెప్పారు. సాధించుకున్న స్వాతంత్ర్యాన్ని కాపాడుకోవాలి. ఆత్మగౌరవంతో బతకాలి. పేదలు ఆర్థిక స్వావలంబన సాధించాలని జయశంకర్ సార్ చెప్పేవారు. ఇవన్నీ జరగాలంటే కేసీఆర్ నాయకత్వమే శ్రీరామ రక్ష అన్న మాటను మీ అందరికి గుర్తు చేస్తున్నాను. కులం, మతం లాంటి ఎన్నో అంశాలు మనల్ని విడదీయవచ్చు. కానీ మనందరినీ కలిపి ఉంచేది భారతీయత ఒక్కటే అని కేటీఆర్ పేర్కొన్నారు.

## ఈసీని మేనేజ్ చేస్తే.. అన్ని సీట్లే ఎందుకు వస్తాయి



**హైదరాబాద్ :** తెలంగాణలో తిరంగా ర్యాలీలు ఘనంగా నిర్వహించారని కేంద్ర హోమ్ శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ తెలిపారు. ఈ ర్యాలీలో విద్యార్థులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారని చెప్పారు. అయితే కాంగ్రెస్ ప్రభుత్వం మూర?త్వంతో జెండాలు ఎగురవేయనీయ లేదని ఆయన మండిపడ్డారు. శుక్రవారం హైదరాబాద్‌లో కేంద్ర మంత్రి బండి సంజయ్ విలేకర్లతో మాట్లాడుతూ.. ప్రధాని మోదీ వచ్చిన తరువాత ప్రతి ఒక్కరూ జెండా ఎగురవేసే కార్యక్రమాన్ని చేపట్టారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమం ప్రధాని మోదీ ఆలోచన అని పేర్కొన్నారు. మోదీ పాలనకు ముందు పరిస్థితి.. ఆ తర్వాత ఏమిటనేది ప్రజలు చూస్తున్నారని చెప్పారు. అవినీతి రహిత పాలన అందిస్తున్నారంటూ ప్రధాని మోదీపై ప్రశంసల వర్షం కురిపించారు. రెండు రాజ్యాంగాలు అవసరం లేదంటూ శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ పోరాటం చేశారని వివరించారు. ఓట్లు గల్లంతు విషయంలో ఎన్నికల సంఘానికి, బీజేపీకి, ప్రధాని మోదీకి ఏం సంబంధమంటూ ఆయన ప్రశ్నించారు దీనిపై ఫిర్యాదు చేస్తే.. ఈసీ చర్యలు తీసుకుంటుందన్నారు. ఎన్నికల సంఘాన్ని తాము మేనేజ్ చేసేలా ఉంటే 240 ఎంపీ సీట్లకు ఎందుకు పరిమితమవుతామంటూ ప్రతిపక్షాలను బండి సంజయ్ సూటిగా ప్రశ్నించారు. హైదరాబాద్ ఓల్డ్ సిటీలో ఒక్క ఇంట్లోనే 300 ఓట్లు ఉన్నాయని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. అయితే కాంగ్రెస్ వాళ్లు 60 ఏళ్ళు దేశాన్ని దోచుకున్నారని.. దీనిపై తాము మీరు రిగ్గింగ్ చేశారని ఎప్పుడైనా అన్నామా అంటూ ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ అగ్రనేత, ఎంపీ రాహుల్ గాంధీ వ్యవహారంతో కాంగ్రెస్ పార్టీ కుక్కలు చింపిన విస్తరి అయిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీహార్‌లో మీ పార్టీని నమ్మరని.. అక్కడ గెలిచేది బీజేపీనే అంటూ కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకత్వానికి ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

## పాలేరు పొంగింది

**ఖమ్మం :** కొద్దిరోజులుగా ఉమ్మడి ఖమ్మం జిల్లాలో విపరీతంగా వర్షాలు కురుస్తున్నాయి. ఎగువ ప్రాంతాలలో కూడా భారీగా వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో వరద నీరు విపరీతంగా వస్తున్నది. దీంతో ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని చెరువులు, వాగులు, కుంటలు నిండుగా నీటితో కనిపిస్తున్నాయి. కొన్ని ప్రాంతాల్లో అయితే మత్తళ్లు దునుకుతున్నాయి. దీంతో రైతులు ఉత్సాహంగా వరి నాట్లు వేస్తున్నారు. వరి నాట్లు పూర్తయిన చోట కలుపులు తీస్తున్నారు.ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ప్రధాన నీటి వనరులలో ఒకటి పాలేరు రిజర్వాయర్. కృష్ణా నీటిని నిల్వ చేసేందుకు ఈ రిజర్వాయర్ నిర్మించారు. ఈ రిజర్వాయర్ కు నాగార్జునసాగర్ నుంచి నీరు వస్తుంది. ఈ నీటి ద్వారా పాలేరు, ఖమ్మం, మధిర నియోజకవర్గాలకు తాగునీరు అందుతుంది. కల్లూరు, బోనకల్, పాలేరు, ఖమ్మం రూరల్, తిరుమలాయపాలెం, పెనుబల్లి, తల్లాడ, కొణిజర్ల వంటి మండలాల్లోని పంట పొలాలకు సాగునీరు అందుతుంది. ఈ రిజర్వాయర్ కు కృష్ణానది నుంచి మాత్రమే కాకుండా.. చుట్టుపక్కల ప్రాంతాల్లో వర్షాలు కురిస్తే వచ్చే వరదతో కూడా నిండుతుంది.. పాలేరు రిజర్వాయర్ ప్రస్తుతం కురుస్తున్న వర్షాలకు నిండింది. నిండడం మాత్రమే కాదు అలుగు కూడా పాడుతోంది. ఈ రిజర్వాయర్ పరిధిలో వేలాది ఎకరాల ఆయకట్టు ఉంది. ఆ ఆయకట్టుకు ఈ సంవత్సరం ఢోకా లేకుండా పోయింది.రిజర్వాయర్ అలుగుపడుతున్న నేపథ్యంలో పక్కనే ఉన్న నాయకన్ గూడెం ఏరులో ఆ నీరు ప్రవహిస్తోంది. దీంతో ఖమ్మం జిల్లా పోలీసులు అక్కడ హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేశారు. ఎందుకంటే నాయకన్ గూడెం నుంచే సూర్యాపేట, దాని మీదుగా హైదరాబాద్ వెళ్లాల్సి ఉంటుంది. గతంలో నాయకన్ గూడెం ఏరు పారుతున్న సమయంలో ప్రమాదాలు జరిగాయి. ఈసారి అటువంటి ప్రమాదాలు చోటు చేసుకోకుండా ఉండడానికి అక్కడి పోలీసులు హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేశారు.. పాలేరు అలుగు పోస్తున్న నేపథ్యంలో.. ఆ దృశ్యాలను చూసేందుకు పర్యాటకులు వస్తున్నారు.

# ఘనంగా 79 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**రామగుండము కమిషనరేట్ ప్రజలకు 79వ స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన సీపీ**

**స్వాతంత్ర్య సమరయోధుల ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలి**

**భవిష్యత్తు తరాలకు మంచి అభివృద్ధిని అందించాలి**

**రామగుండం పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో త్రివర్ణ పతకాన్ని ఆవిష్కరించిన సిపి**





**అగ్ని ధార న్యూస్,( రామగుండం):** రామగుండం కమిషనర్ కార్యాలయంలో 79 వ స్వతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా సిపి అంబర్ కిషోర్ ఝా ., స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా మహనీయుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళు లర్పించారు. సాయుధ పోలీసుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గౌరవ వందనాన్ని పతాకానికి అందిస్తూ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి సిబ్బందికి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం సీపీ మాట్లాడుతూ.. రామగుండము కమీషనరేట్ ప్రజలకు పోలీస్ అధికారులకు, సిబ్బందికి స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు మరియు భారతదేశ మంతటా ఈరోజు ఆనందంగా జరుపుకుంటున్న స్వాతంత్ర్య దినోత్సవానికి ఎంతో ప్రాముఖ్యత ఉందని బారత దేశపు ప్రజలకు ఒక అందమైన ప్రశాంతమైన జీవితాన్ని ఇవ్వడానికి ఎంతో మంది త్యాగధనుల పుణ్యఫలం స్వాతంత్ర్య సమరయోధుల ప్రాణత్యాగం వలన స్వాతంత్ర్య సిద్ధించిందని వారి ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని సూచించారు. భవిష్యత్తు తరాలకు మంచి అభివృద్ధిని సాధించి చూపించాలన్నారు. స్వాతంత్ర్య వచ్చిన తర్వాత సుపరిపాలనలో మన దేశం ఎంతో అభివృద్ధి చెందిందని, సర్వస్వం అర్పించి మనకు స్వేచ్ఛను కల్పించిన త్యాగధనులకు మనస్ఫూర్తిగా అంజలి ఘటిస్తూ దేశానికి అంకితం కావడంలోనే ప్రతి మనిషికి సార్థకత లభిస్తుందని అన్నారు. పోలీసు అధికారులుగా మనమంతా జాతి సమగ్రతకై, శాంతి సమాజ స్థాపనకై తద్వారా ప్రజల అభివృద్ధికి బాటలు వేసేందుకు దృఢనిశ్చయంతో పని చేయాలని, ఎల్లవేళలా ప్రజలకు అందుబాటులో ఉంటూ నీతి నిజాయితీగా సేవలు అందించాలని తెలిపారు. ప్రజలకు పోలీసులు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ ప్రజలు ప్రశాంత వాతావరణంలో జీవనం గడిపే విధంగా చూస్తాం అన్నారు. ఈ సందర్భంగా విధి నిర్వహణలో అత్యుత్తమ ప్రతిభను కనబరిచిన పోలీసు అధికారులకు, సిబ్బందికి ప్రసంశ పత్రాలను అందించారు. ఈ కార్యక్రమం లో గోదావరి ఖని ఏసీపీ రమేష్, స్పెషల్ బ్రాంచ్ ఎసిపి మల్లారెడ్డి, ట్రాఫిక్ ఏసిపి శ్రీనివాస్ ఎ ఓ శ్రీనివాస్, సీఐ లు, ఎస్ఐ లు, రిజర్వ్ ఇన్స్పెక్టర్ లు శ్రీనివాస్, వామన మూర్తి, సూపరింటెండెంట్ ఇంద్రసేనారెడ్డి సందీప్ సంధ్య, సిసి హరీష్ వివిధ వింగ్స్ సిపిఓ, ఎ ఆర్ స్పెషల్ పార్టీ, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు



**అగ్నిధారన్యూస్ "(సంగారెడ్డి )"** మొగుడంపల్లి మండలం లోని ఇప్పేపల్లి గ్రామంలో గ్రామ ప్రజలు మాట్లాడుతు దేశంలో ఎంతో మంది సైనికులు దేశం కోసం తమ యొక్క ప్రాణాలను సైతం లెక్క చేయకుండ దేశ సరిహద్దులను కాపాడుతున్నారని దానికి మరో నిదర్శనమే ఆపరేషన్ సిందూర్ నిదర్శనం అని తేలియ చేసారు. భరత దేశం ఉనికి ఎంతో గొప్పదని గ్రామం లోని ప్రజలు మన దేశం ఎంతో గొప్పదని తేలియా చేసి జెండా వందనం జేరుపుకోవడం జెరిగింది.

## కానిస్టేబుల్ కు ప్రశంసపత్రం స్వీకరణ



**అగ్నిధార న్యూస్ మంథని ఆగష్టు 15** స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా ఉత్తమ సేవలందించిన కానిస్టేబుల్ శివ కుమార్ కు రామగుండం నియోజకవర్గం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ చేతుల మీద గా ప్రశంస పత్రాన్ని అందజేశారు. మంథని మండలంలో ని పోలీస్ స్టేషన్లో కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్న శివకుమార్ విధి నిర్వహణలో ఉత్తమ సేవలు అందించినందు గాను గుర్తింపు లభించింది. స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా పాలనాధికారి, పోలీస్ అధికారుల చేతుల మీదుగా శివకుమార్ ప్రశంసా పత్రాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా మంథని ఎస్సై సిఐ, తోటి కానిస్టేబులు ప్రత్యేకంగా అభినందించారు

## ట్రాఫిక్ ఎస్ ఐకి ప్రశంస పత్రం




**అగ్నిధారన్యూస్ గోదావరిఖని టౌన్ ఆగష్టు 15** స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా ఉత్తమ సేవలందించిన ఎస్సై హరి శేఖర్ కు రామగుండం సీపీ చేతుల మీదు గా ప్రశంస పత్రాన్ని అందజేశారు గోదావరిఖని రామగుండం ట్రాఫిక్ పోలీస్ స్టేషన్లో ట్రాఫిక్ ఎస్సై గా విధులు నిర్వహిస్తున్న హరి శేఖర్. విధి నిర్వహణలో ఉత్తమ సేవలు అందించినందుకు గాను గుర్తింపు లభించింది స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో జిల్లా కేంద్రంలో ఏర్పాటు చెందిన కార్యక్రమంలో రామగుండం సీపీ చేతుల మీదుగా ప్రశంసా పత్రాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ సిఐ తోటి సిబ్బంది ప్రత్యేకంగా అభినందించారు.

# ఆర్.జి-3 ఏపిఏ ఏరియాలలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు







**అగ్నిధార న్యూస్ మంథని :** ఎంతోమంది వీరుల బలిదానాలు, త్యాగాల వలన భారతదేశానికి 1947లో స్వాతంత్ర్యం వచ్చిందని రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు అన్నారు. 79వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని సింగరేణి ఆధ్వర్యంలో స్థానిక జి.ఎం.కార్యాలయ ప్రాంగణంలో నిర్వహించిన వేడుకలకు రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు ముఖ్య అతిథిగా హాజరై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. మరో ముఖ్య అతిథిగా అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు హాజరయ్యారు. అనంతరం నిర్వహించిన ఏరియా ఉత్తమ ఉద్యోగుల సన్మాన కార్యక్రమంలో భాగంగా వారు మాట్లాడుతూ. ఎంతో మంది వీరుల త్యాగఫలంతో భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చిందని, దానిని కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరి పైనా ఉందని అన్నారు. దక్షిణ భారతదేశంలో ఏకైక బొగ్గు ఉత్పత్తి సంస్థగానే గాక తెలంగాణ రాష్ట్రంలో అతి పెద్ద పరిశ్రమగా, తెలంగాణకు మణిహారంగా సింగరేణి సంస్థ విరాజిల్లుతుందని, అలాగే మన రాష్ట్ర అభివృద్ధి కి, రాష్ట్రంలో పెరుగుతున్న విద్యుత్ అవసరాలకు అనుగుణంగా సింగరేణి సంస్థ తగినంత బొగ్గును అందించడమే కాకుండా థర్మల్, సోలార్ విద్యుత్తును కూడా ఉత్పత్తి చేస్తుందని అన్నారు. ఉద్యోగులందరీ సమిష్టి కృషితో ఆర్.జి-3, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియాలకు నిర్దేశించిన బొగ్గు ఉత్పత్తి, రవాణా లక్ష్యాలను సాధిస్తున్నమన్నారు. సింగరేణి యాజమాన్యం ఉద్యోగుల సంక్షేమానికి పెద్దపీట వేస్తూ, పరిసర గ్రామాల ప్రజల కోసం ఎన్నో సామాజిక, పర్యావరణ హిత కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని అన్నారు. అంతే కాకుండా ఓ.సి.పి.-2 గని విస్తరణలో భాగంగా మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు కృషి, సహకారంతో భూ సేకరణ ప్రక్రియ ముందుకు వెళ్తుందని అన్నారు. దీనికి సహకరిస్తున్న సంబంధిత గ్రామాల ప్రజలు, ప్రజాప్రతినిధులకు ధన్యవాదాలు తెలియజేశారు.

**ఉత్తమ సేవలందించిన ఉద్యోగులకు పురస్కారాలు :**

భవిష్యత్తు లక్ష్యాలు, ప్రణాళికలకు అనుగుణంగా వారి వారి స్థాయిలో విధులను సక్రమంగా నిర్వహిస్తూ, సమిష్టిగా సింగరేణి అభివృద్ధికి పాటుపడాలన్నారు. ఈ మధ్య జరిగిన ప్రమాదాలను దృష్టిలో ఉంచుకొని భవిష్యత్తులో ఎలాంటి చిన్న ప్రమాదం కూడా జరుగకుండా ప్రతి ఒక్కరూ భద్రతతో పని చేసి లక్ష్యాలను సాధించాలన్నారు. అనంతరం సింగరేణి సంస్థ నిర్దేశించిన లక్ష్యాలను సాధించడంలో తమ వంతు కృషిచేసి, ఉత్తమ సేవలందించిన ఉద్యోగులకు ఉత్తమ ఉద్యోగి పురస్కారాలను అందజేసి ఘనంగా సన్మానించారు. తదుపరి ఉత్తమ విధులు నిర్వహించిన సెక్యూరిటీ విభాగం ఉద్యోగులకు పారితోషకంతో పాటు ప్రశంసా పత్రాలు అందజేశారు. వేడుకల్లో భాగంగా వివిధ పాఠశాలల, కళాశాలల విద్యార్థులచే ప్రదర్శించబడిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి. ఈ వేడుకల్లో గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు వై.వి.రావు, యం.రామచంద్రరెడ్డి, కోట రవీందర్ రెడ్డి, అధికారులు సంఘం ప్రతినిధి గ్రంధి శ్రీనివాస్, సేవా అధ్యక్షురాలు అలివేణి, వెంకటలక్ష్మి, ఏరియా ఇంజనీర్లు వై.వి.శేఖరబాబు, కె.యాదయ్య, ఎస్వోటుజియంలు యం.రామ్మోహన్, బి.సత్య నారాయణ, ప్రాజెక్ట్ అధికారులు జె. రాజశేఖర్, ప్రవీణ్ వి ఫాంటింగ్ పర్సనల్ విభాగాధిపతి బి.సుదర్శనం, సివిల్ డిజియం రాజేంద్ర కుమార్ తో పాటు ఇతర వివిధ విభాగాల, గనులు, విభాగాధిపతులు, అధికారులు, ఉద్యోగులు, కార్మిక సంఘాల నాయకులు, సేవా సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## నేతాజీ స్టేడియంలో ఘనంగా 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



**మణుగూరు :** మణుగూరు మున్సిపాలిటీ పరిధిలోని నేతాజీ సుభాష్ చంద్రబోస్ క్రీడా మైదానంలో నేతాజీ వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సంద ర్భంగా నేతాజీ వాకర్స్ క్లబ్ ప్రధాన కార్యదర్శి రావులపల్లి రామ్మూర్తి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం నేతాజీ వాకర్స్ క్లబ్ అందరికీ స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని నేతాజీ వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. మణుగూరు ఏరియా హాస్పిటల్ సూపర్డెంట్ వైద్యులు సునీల్ రక్తదాన శిబిరాన్ని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ రక్తదాన శిబిరంలో వాకర్స్ మరియు యువకులు అధిక సంఖ్యలో పాల్గొని 35 మంది రక్తదానం చేశారు. ఈ సందర్భంగా రావులపల్లి రామ్మూర్తి మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల్లో ఎంతోమంది రక్తం దొరకక ప్రాణాలు కోల్పోతున్నారని ఈ రక్తదాన శిబిరం ద్వారా ఎంతో మంది ప్రాణాలు నిలబెట్టొచ్చని అన్నారు. నేతాజీ వాకర్స్ క్లబ్ ద్వారా మరిన్ని సేవా కార్యక్రమాలు చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో క్లబ్ కోశాధికారి వడ్డానం రమేష్, ఉపాధ్యక్షులు జొన్నలగడ్డ వెంకటేశ్వరరావు, గౌరవ అధ్యక్షులు ఎన్. విజయభాస్కర్ రెడ్డి,పుచ్చకాయల శంకర్,కటకం సతీష్ యాదగిరి గౌడ్, జాయింట్ సెక్రెటరీ రాజేంద్రప్రసాద్, శంకర్, అమర కిరణ్, ఏలియా, రామ్ రెడ్డి, నాగేశ్వరరావు, సుమన్, అలవాల రాంబాబు, దేశబోయిన తిరుపతిరావు, వంగా సంతోష్, తిరుమల శ్రీనివాసరావు, కనుకు రమేష్, రామకృష్ణ,రావులపల్లి ప్రభాకర్ తదితర వాకింగ్ సభ్యులు పాల్గొన్నారు

# రెండు జాతీయ పార్టీల కబంధహస్తాలనుండి తెలంగాణకు స్వాతంత్రం

## మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి నిరంజన్ రెడ్డి

**అగ్నిధార న్యూస్ వనపర్తి జిల్లా:** 79వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా బిఆర్ఎస్ జిల్లా పార్టీ కార్యాలయంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిజాం నవాబుల కాలం నుండి తెలంగాణ అభివృద్ధి కొనసాగిందని, ఆంధ్ర పాలకుల కుట్రల నుండి తెలంగాణను విముక్తి చేసి సాగునీటి ప్రాజెక్టులు, వైద్య, విద్యా రంగాలలో అభివృద్ధి సాధించిన కే.సి.ఆర్ నాయకత్వాన్ని కొనియాడారు. 10 ఏళ్ల పాలనలో పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేసి, గోదావరి జలాలను సద్వినియోగం చేస్తూ లక్షల ఎకరాలకు నీటిని అందించి వ్యవసాయ రంగాన్ని సస్యశ్యామలం చేశారని తెలిపారు. కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా ఉత్తర తెలంగాణకు, పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు ద్వారా దక్షిణ తెలంగాణకు సాగునీటిని అందించామన్నారు. కాళేశ్వరం వ్యయంపై విమర్శలు చేసే వర్గం, 82 వేల కోట్లతో చంద్రబాబు బనకచర్ల నిర్మాణాన్ని ఎందుకు వ్యతిరేకించలేదని ప్రశ్నించారు. మరో స్వాతంత్ర పోరాటంలా ఉద్యమం నడిపి, సాగు, తాగు, విద్య, వైద్యం రంగాలలో తెలంగాణను అగ్రభాగాన నిలిపామని చెప్పారు. కల్వకుర్తి ఎత్తిపోతల ద్వారా పంజాబ్ తర్వాత వ్యవసాయ ఉత్పత్తులలో రెండో స్థానంలో నిలిపి రైతులను రాజులుగా మార్చినదీ బిఆర్ఎస్ పాలనేనన్నారు. 1948 నుండి రెండు జాతీయ పార్టీలు తెలంగాణను అడ్డుకున్నాయని ఆరోపించారు. తెలంగాణ మళ్లీ అభివృద్ధి పథంలో నడవాలంటే మరోసారి కే.సి.ఆర్ ముఖ్యమంత్రిగా కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జిల్లా పార్టీ అధ్యక్షుడు గట్టు యాదవ్, అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్, పట్టణ అధ్యక్షుడు పలుస రమేష్ గౌడ్, జిల్లా మీడియా కన్వీనర్ నందిమల్ల అశోక్, గంధం పరం జ్యోతి, మాణిక్యం, వనం రాములు, బాలరాజు, కర్రె స్వామి, దిలీప్ రెడ్డి, సర్దార్ ఖాన్, జాత్రునాయక్, వేణు నాయుడు, కాగితాల లక్ష్మీనారాయణ, బండారు కృష్ణ, ఉంగ్లం తిరుమల్, నాగన్న యాదవ్, కంచ రవి, గులాం ఖాదర్ ఖాన్,ఎల్లారెడ్డి, ఎద్దుల సాయికుమార్, ప్రేమ్ నాథ్ రెడ్డి, స్టార్ రహీమ్, రమేష్ నాయక్, మతీన్, చిట్యాల రాము, జోహెబ్ హుసేన్, నందిమల్ల రమేష్, సేనాపతి, ఇమ్రాన్, మహేశ్వర్ రెడ్డి, బాగ్యరాజ్, బెంగాలీ రఘు, గంధం విజయ్, నదిమల్ల సుబ్బు, ఆరీఫ్, ప్రేమ్ కుమార్, ముని కుమార్, సత్తి, వజ్రాల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# నంచర్లలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



**పాల్గొన్న రిటైర్డ్ ఎంఈఓ, క్రికెట్ క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఘన సన్మానం.**

**అగ్నిధార న్యూస్ మహమ్మదాబాద్ :** మండల పరిధిలోని నంచర్ల గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా, రిటైర్డ్ మండల ఎడ్యుకేషన్ ఆఫీసర్ (ఎంఈఓ) కే. వీరేందర్ జి మరియు నంచర్ల క్రికెట్ క్లబ్ అసోసియేషన్ సంయుక్తంగా పదో తరగతి పరీక్షల్లో ప్రథమ, ద్వితీయ స్థానాలు సాధించిన విద్యార్థులను మెమెంటోలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సంవత్సరం ప్రథమ స్థానం సాధించిన జే. సుమశ్రీ మరియు ద్వితీయ స్థానం సాధించిన ఎండి. ఆస్మిన్ బేగం లను సన్మానించారు. గత పది సంవత్సరాలుగా కే. వీరేందర్ జి తమ తల్లిదండ్రుల జ్ఞాపకార్థం టాపర్లకు వెండి పతకాలు అందజేస్తూ వస్తున్నారు. ఈ సంవత్సరం కూడా వారు ఈ సంప్రదాయాన్ని కొనసాగిస్తూ, విద్యార్థులకు వెండి పతకాలు బహూకరించారు. అదే విధంగా, నంచర్ల క్రికెట్ క్లబ్ అసోసియేషన్ విద్యార్థులను శాలువాలతో సత్కరించి, వారి విద్యా ప్రతిభను కొనియాడింది. స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా జాతీయ జెండా ఆవిష్కరణ జరిగింది. విద్యార్థులు స్వాతంత్ర్య దినోత్సవం యొక్క ప్రాముఖ్యత, స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాల గురించి ప్రసంగించారు. గ్రామ పెద్దలు పాఠశాల బాగోగులు మరియు స్వాతంత్ర్యం యొక్క విలువ గురించి తమ అనుభవాలను పంచుకున్నారు. పాఠశాలకు అవసరమైన సదుపాయాల గురించి ప్రధానోపాధ్యాయులు సురేందర్ రెడ్డి మరియు ఉపాధ్యాయులు గ్రామస్తులకు వివరించారు. పాఠశాలకు కావలసిన సదుపాయాలు వంటి అంశాలపై చర్చించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సురేందర్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కేఎం. నారాయణ, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు బి. బిక్షపతి, జిల్లా మాజీ చైర్మన్ జి. గోపాల్ రెడ్డి,జే.వీరాజీ, తిరుమలరెడ్డి, రాజ్ కుమార్, శ్రీనివాస్, ఎండి హుస్సేన్, నవాజ్, నరేష్, జై వర్ధన్న,వీన్ కుమార్, ఉపాధ్యాయులు, విద్యార్థులు మరియు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. .

## శ్రీ అక్షర గ్రామర్ స్కూల్ లో సంబరంగా 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



**అగ్నిధార న్యూస్ మహమ్మదాబాద్:**నంచర్ల గేట్ ఎగ్స్ రోడ్ లో గల అక్షర గ్రామర్ స్కూల్ లో 79వ స్వాతంత్ర్య దినోత్సవం ఘనంగా నిర్వహించబడింది.పాఠశాల కరస్పాండెంట్ ప్రిన్సిపాల్ ప్రహ్లాద్ రెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో దేశాయిపల్లి మాజీ సర్పంచ్ రఘు యాదవ్ పాఠశాల చైర్మన్ మోహన్ రెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ "స్వాతంత్ర్యం మన పూర్వీకుల త్యాగఫలితం. పిల్లలలో దేశభక్తి, క్రమశిక్షణ, సమాజ సేవాభావం పెంపొందించాలి" అని అన్నారు.కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు ఉత్సాహంగా పాల్గొన్నారు. సాంస్కృతిక కార్యక్రమాలు, దేశభక్తి గీతాలు అందరిని ఆకట్టుకున్నాయి శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా చిన్నారి విద్యార్థిని విద్యార్థులు చిన్ని కృష్ణుని, గోపికమ్మ వేషధారణలో అందరిని ఆకట్టుకున్నారు చిన్నారులు ఉట్టి కార్యక్రమంలో ఉత్సాహంతో పాల్గొన్నారు ఇట్టి కార్యక్రమాలలో విద్యార్థుల తల్లిదండ్రులు ఉపాధ్యాయులు, రాజు, ప్రవళిక, సువర్ణ, రాధ, కృష్ణమ్మ, మనిషా, షాజిదా బేగం, అస్మిత, రాజేశ్వరి, నాగలక్ష్మి, అర్చన, తిరుమలయ్య తదితరులు పాల్గొన్నారు

## ఐక్యత ఫౌండేషన్ కార్యాలయాలలో జాతీయ జెండా వేడుకలు



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** కల్వకుర్తి నియోజకవర్గంలోని కల్వకుర్తి, ఆమనగల్ ,వెల్దండ మండలలోని ఐక్యత ఫౌండేషన్ కార్యాలయాలలో 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు గణంగా నిర్వహించిన ఐక్యత ఫౌండేషన్ సభ్యులు...

## స్వతంత్ర దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు పలకలు పంపిణీ



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** కల్వకుర్తి మండలం లోని మార్చాల గ్రామంలో 79వ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని అంగన్ వాడి కేంద్రంలో మార్చాల గ్రామ మాజీ సర్పంచ్ కీర్తిశేషులు ఆవ మల్లయ్య జ్ఞాపకార్థంతో విద్యార్థులకు పలకలు పంపిణీ చేసిన వారి కుమారుడు ఆవ తిరుపతి ఈ సందర్భంగా మాట్లాడుతూ,తన తండ్రి జ్ఞాపకార్థం తో ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు సహకారం అందించడం సంతోషకరం అన్నారు కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ నాయకులు దున్న భాస్కర్, పల్స జంగయ్య, గుత్తి పరమేష్, సందీప్, శశిధర్, మార్చాల సాయిబాబు, పాల్గొనడం జరిగింది.

## కమాన్ పూర్ మండల కాంగ్రెస్ పార్టీ లో "కొత్త" కళ..!

**స్వాతంత్ర దినోత్సవ వేడుకలకు వెయ్యి మందికి పైగా హాజరు**

**అందర్నీ కలుపుకుపోతూ తన మార్క్ చూపిస్తున్న నూతన అధ్యక్షులు ఎస్.ఎస్.అన్వర్**



**అగ్నిధార న్యూస్ కమాన్ పూర్** పెద్దపల్లి జిల్లా కమాన్ పూర్ మండల కాంగ్రెస్ పార్టీలో "కొత్త"కళ సంతరించుకుంది. శుక్రవారం కమాన్ పూర్ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల నూతన అధ్యక్షులు ఎస్.ఎస్.అన్వర్ ఆధ్వర్యంలో నిర్వహించిన స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో మండలంలోని అన్ని గ్రామాల నుంచి సుమారు వెయ్యి మందికి పైగా కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, ముఖ్య నాయకులు, గ్రామ శాఖ అధ్యక్షులు, ఇతర కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ఎస్సీ సెల్, బీసీ సెల్, మైనార్టీ సెల్, యూత్ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలతో పాటు పార్టీ శ్రేణులు పాల్గొన్నారు. కొత్త, పాత, సీనియర్, జూనియర్ అని తేడా లేకుండా కమాన్ పూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎస్.ఎస్.అన్వర్ అందర్నీ కలుపుకుపోతూ తన మార్క్ చూపిస్తూ మండలంలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం దిశగా ముందుకు సాగుతున్నారు. ఈ పరిణామాల పట్ల మండలంలోని కాంగ్రెస్ పార్టీ శ్రేణులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## అంగన్వాడి విద్యార్థులకు పలకల పంపిణీ చేసిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు నిజాముద్దీన్



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** కల్వకుర్తి మండలం మార్చాల గ్రామంలో 79 వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా అంగన్వాడి విద్యార్థులకు బిఆర్ఎస్ పార్టీ నాయకులు నిజాముద్దీన్ ఆధ్వర్యంలో పలకలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నిజాముద్దీన్ మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలలో చదువుకున్న విద్యార్థులకు తన వంతు సహకారం ఎప్పటికీ ఉంటుందని అన్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సునీత వెంకట్ రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ మదన్ మోహన్ రావు రైతు సమన్వయ కమిటీ అధ్యక్షులు తలసాని కృష్ణారెడ్డి, నాయకుడు పురం రాంరెడ్డి ,భాస్కర్ రెడ్డి, సత్యపాల్ రాములు,మాజీ వార్డు సభ్యులు గౌసుద్దీన్, శ్రీనివాసులు, పురుషోత్తం తదితరులు ఉన్నారు.

# ఫ్లోరైడ్ రహిత తండాలుగా మార్చడమే ఐక్యత లక్ష్యం






**ప్రతి తండాలో ఐక్యత ఫౌండేషన్ ద్వారా త్రాగునీటి శుద్ధికేంద్రాల ఏర్పాటుకు కృషి టాస్క్ సి ఓ ఓ ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి**

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** కల్వకుర్తి మండలం తర్నికల్ తండాలో పర్యటించిన.ఐక్యత ఫౌండేషన్ చైర్మన్,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు టాస్క్ సి ఓ ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి తండాలో గత పర్యటనలో ఇచ్చిన హామీ మేరకు.రక్షిత త్రాగునీటికై ఐక్యత ఫౌండేషన్ సహకారంతో 1,50,000 (ఒకలక్షా యాభై వేలతో ఏర్పాటు చేసిన ఉచిత త్రాగునీటి శుద్ధి కేంద్రాన్ని సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించడం జరిగింది,ఈ సందర్భంగా టాస్క్ సి ఓ ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూ ముందుగా ప్రజలందరికీ 79వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ,తర్నికల్ తండా ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు రక్షిత త్రాగునీటిని అందించడం జరిగిందని,ప్రతి తండాలో కూడా ముఖ్యంగా రక్షిత త్రాగునీటి సమస్య ఉందని,ఫ్లోరైడ్ నీటి వలన దీర్ఘకాలిక సమస్యల బారిన పడుతున్నారని,నా లక్ష్యం ప్రతి మారుమూల తండాలో ఫ్లోరైడ్ సమస్యను అధిగమించేందుకు ఐక్యత ఫౌండేషన్ సహకారంతో ఉచిత రక్షిత త్రాగునీటి వాటర్ ప్లాంట్లను ఏర్పాటు చేస్తున్నామని, ఈ ప్రయత్నం ప్రతి తండాను,ప్రతి గ్రామాన్ని పూర్తిగా ఫ్లోరైడ్ రహితంగా మార్చే ప్రయత్నంగా ముందుకు వెళ్తామని తెలియజేస్తూ,అలాగే తండాలో నిర్మాణంలో నూతన దేవాలయాన్ని సందర్శించి అభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తానని తెలియజేశారు. స్థానిక నాయకులు,తండా వాసులు మాట్లాడుతూఇచ్చిన హామీ మేరకు మా తండాకు సురక్షితమైన త్రాగునీటిని అందించి,మా ప్రజలు ఆరోగ్యవంతంగా ఉంటూ, నిర్మాణంలో ఉనా దేవాలయానికి సహకారానికి ముందుకొచ్చి అన్ని రకాలుగా తండా అభివృద్ధికి గొప్ప సహకారం అందిస్తున్న సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి కి ఎల్లపుడు రుణపడి ఉంటామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ,సీనియర్ నాయకులు పవన కుమార్ రెడ్డి మాజీ సర్పంచ్ లు సోమ్లి నాయక్,రాజు నాయక్,దీప్ల నాయక్ లు,యువజన కాంగ్రెస్ నాయకులు రాజునాయక్ గోపాల్ చిన్నా వినోద్ గణేష్,మునియా, తులసి రామ్,ప్రవీణ్, వినోద్,పవన్, ఆనంద్, రవీందర్ లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## మైసమ్మ అమ్మ వారి ఆశీర్వాదంతో ప్రజలు చల్లగా ఉండాలి

**అమ్మ వారికి ప్రత్యేక పూజలు చేసిన సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి**





**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** కల్వకుర్తి పట్టణ కేంద్రంలోని గాంధీనగర్ మైసమ్మ దేవత దేవాలయ 11వ వార్షికోత్సవ పూజా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్రనాయకులు టాస్క్ సి ఓ ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి ఈ సందర్భంగా దేవాలయంలో ఆలయ కమిటీ సభ్యులు నిర్వహించిన ప్రత్యేక పూజ కార్యక్రమంలో పాల్గొని,అమ్మవారి దర్శనం చేసుకొని,తీర్థ ప్రసాదాలు స్వీకరించిన సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి తదనంతరం మాట్లాడుతూ. అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరు సుఖ సంతో షాలతో ఆనందంగా ఉండాలని కోరుకుంటూ,అమ్మవారి వార్షికోత్సవ పూజా కార్యక్రమానికి ఆహ్వానించిన ఆలయ కమిటీ సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ సభ్యులుమొగిలి దుర్గాప్రసాద్, శ్రీకాంత్, రాజేందర్, రాములు,రమేష్, రవిగౌడ్, మధుసుదన్ రెడ్డి, కృష్ణయ్య, రాఘవేందర్ గౌడ్,చింటూ, సాయి,కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రెస్ క్లబ్ అధ్యక్షుని జన్మదిన వేడుకలు

**రమణారెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మాజీ సర్పంచ్ లక్ష్మీ నరసింహారెడ్డి.**



**అగ్నిధార న్యూస్ (కల్వకుర్తి)** సీనియర్ పాత్రికేయుడు, ఆమనగల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు ఇటిక్యాల రమణారెడ్డి జన్మదిన వేడుకలను అమనగల్‌లో సర్పంచుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మీ నర్సింహ్మా రెడ్డి మరియు అమనగల్ మున్సిపల్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు పత్యానాయక్ ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా రమణారెడ్డిని పలువురు నేతలతో కలిసి పూలమాలలు శాలువాతో సత్కరించి, కేకు కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. సుదీర్ఘ కాలంగా పత్రికా రంగంలో విశేషమైన సేవలు అందిస్తూ, ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు ప్రభుత్వాలకు తెలియ పరుస్తున్నారని అభినందించారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి,సైదులు గౌడ్ ,రూపం వెంకట్ రెడ్డి,జహంగీర్, మంగళపల్లి నరసింహ, మూడ అశోక్, నాగార్జున,సురేష్ పాత్రికేయ మిత్రులు ఆనంద్ కుమార్, మాసుమ్, యూనుస్, నిరంజన్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మైసమ్మ దేవాలయ 11వ వార్షికోత్సవం



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** కల్వకుర్తి పట్టణంలోని గాంధీనగర్ మైసమ్మ దేవాలయం 11వ వార్షికోత్సవ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు లక్ష్మీ గణపతి హెూమం అన్న ప్రసాద వితరణ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమాల్లో మాజీ జాతీయ బీసీ కమిషన్ సభ్యులు తల్లోజు ఆచారి మాజీ మున్సిపల్ చైర్మన్ లు ఎడ్మ సత్యం, శ్రీశైలం, స్థానిక ఎస్సై, మహేందర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ దైవచింతన కలిగి ఉండాలని సనాతన ధర్మంలో ప్రతి ఒక్కరూ పాలు పంచుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ సభ్యులు మొగిలి దుర్గాప్రసాద్, మెకానిక్ రాములు, శ్రీకాంత్, లక్ష్మీనరసింహ, మధుసూదన్ రెడ్డి, రవి గౌడ్, నరసింహ, రాఘవేందర్ గౌడ్, రాంభూపాల్ రెడ్డి, కృష్ణ గౌడ్, శేఖర్ రెడ్డి, బాబీ దేవ్, తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన మాజీ జెడ్పిటిసి దశరథ్ నాయక్

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** కడ్తాల్ మండలంలో ఇటీవల మృతి చెందిన పలు మృతుల కుటుంబాలను కడ్తాల్ మాజీ జెడ్పిటిసి, లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు జర్పుల దశరథ్ నాయక్ స్థానిక నాయకులతో కలిసి పరామర్శించారు. ముందుగా వాసుదేవపూర్ గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ నరేందర్ నాయక్ తండ్రి పాత్లావత్ సక్రియా గురువారం రాత్రి మరణించారు. విషయం తెలుసుకున్న మరొక్షణమే దశరథ్ నాయక్ వాసుదేవ్ పూర్ చేరుకొని స్థానిక నాయకులతో కలిసి సక్రియ కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం సక్రియ మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సక్రియ ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. మాజీ సర్పంచ్ నరేందర్ తో పాటు వారి కుటుంబాన్ని ఓదార్చి, వారి కుటుంబంలో మనోధైర్యాన్ని నింపారు. అనంతరం దశరథ్ నాయక్ స్థానిక నాయకులతో కలిసి నేరుగా మాధారం గ్రామానికి చేరుకున్నారు. మాదారంలో గ్రామంలో గురువారం సాయంత్రం ఆమంచ కృష్ణయ్య అనే రైతు పొలంలో మృతి చెందారు. ముందుగా వారి కుటుంబాన్ని పరామర్శించి కృష్ణ మృతి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. గురువారం సాయంత్రం కృష్ణయ్య తన వ్యవసాయ పొలంలో కరిగెటు దున్నతుండగా ట్రాక్టర్ తిరగబడి మృతిచెందినట్లు కుటుంబ సభ్యులు వివరించారు. విషయం తెలుసుకోవడంతో దశరథ్ నాయక్ కంటతడి పెట్టుకున్నారు. అనంతరం కృష్ణయ్య మృతదేహానికి పూలమాలయసి నివాళులు అర్పించారు తదుపరి రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా కృష్ణయ్య కుటుంబ సభ్యులకు ఐదు వేల రూపాయల ఆర్థిక సహాయం అందించారు. అనంతరం కుటుంబ సభ్యుల్లో మన ధైర్యాన్ని నింపి కృష్ణయ్య ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థించారు. అనంతరం మైసిగండి గ్రామపంచాయతికి చెందిన కెతావత్ చందన్ వారి మాతృమూర్తి కెతావత్ సాలీ సంవత్సరిక కార్యక్రమంలో పాల్గొన్నారు. సాలి చిత్రపటానికి పూలమాలేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచులు సులోచన సాయిలు హరిచంద్ నాయక్ మాజీ ఎంపీటీసీలు లచ్చి రామ్ నాయక్ మంజుల చంద్రమౌళి ప్రియా రమేష్ సక్రి మాజీ డైరెక్టర్ లయక్ అలీ గ్రామ కమిటీ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్ మాజీ ఉపసర్పంచ్ గణేష్ నాయకులు కృష్ణయ్య బాలకృష్ణ రాజేందర్ యాదవ్ జలీల్ నరేష్ గణేష్ మహేందర్ చందు శ్రీను మల్లేష్ గోపాల్ శ్రీకాంత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రామగుండం ట్రాఫిక్ సీఐకి ప్రశంసపత్రం



**అగ్నిధార న్యూస్ గోదావరిఖని టౌన్ ఆగస్టు 15:** స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా ఉత్తమ సేవలందించిన రామగుండం ట్రాఫిక్ సిఐ బి.రాజేశ్వరరావు కు రామగుండం సిపి చేతుల మీదుగా ప్రశంస పత్రాన్ని అందజేశారు. గోదావరిఖని ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ లో సిఐ గా విధులు నిర్వర్తిస్తున్న రాజేశ్వరరావు అంకిత భావంతో పనిచేయడంతో పాటు విధి నిర్వహణలో ఉత్తమ సేవలు అందించినందుకు గాను ప్రశంస పత్రాన్ని అందజేశారు. రామగుండం కమిషనరేట్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో ఆయనను గోదావరిఖని ట్రాఫిక్ ఏసీపీ ప్రత్యేకంగా అభినందించారు.

## ఘనంగా స్వాతంత్ర దినోత్సవం వేడుకలు

**వనపర్తి ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో..**



**అగ్ని ధార న్యూస్ వనపర్తి జిల్లా :** వనపర్తి పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షుడు బచ్చు రాము, మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం శ్రీ కన్యాకా పరమేశ్వరి ఆలయంలో జెండా ఆవిష్కరణ చేశారు. స్వాతంత్ర సమరయోధుల త్యాగాలను గుర్తుచేస్తూ, గాంధీజీ చూపిన మార్గంలో నడవాలని, సమాజంలో ఐక్యత అవసరమని పిలుపునిచ్చారు. వనపర్తిలో దాదాపు 10 వేల ఆర్యవైశ్యులు ఒకతాటి మీదకు వచ్చి అమ్మవారి ఆలయాన్ని కాపాడాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా, పట్టణ, మహిళా ఆర్యవైశ్య సంఘాల నాయకులు, యువజన సంఘం ప్రతినిధులు, పెద్ద సంఖ్యలో మహిళలు, సభ్యులు పాల్గొన్నారు.

## ఎన్ని కుట్రలు చేసినా మోదీని దేశ ప్రజల గుండెల్లో నుండి తొలగించలేరు

**బీజేపీ జిల్లా అధ్యక్షులు డి. నారాయణ**

**అగ్ని ధార న్యూస్ వనపర్తి జిల్లా:** 79వ స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా బీజేపీ జిల్లా కార్యాలయం నుండి 79 మీటర్ల భారీ త్రివర్ణ పతాకంతో తిరంగా ర్యాలీ నిర్వహించారు. పట్టణ అధ్యక్షుడు రాజశేఖర్ గౌడ్ అధ్యక్షతన, జిల్లా అధ్యక్షుడు డి. నారాయణ జాతీయ జెండాను ఆవిష్కరించారు. వివేకానంద చౌరస్తా, రాజీవ్ చౌక్, బస్ డిపో రోడ్, గంజి రోడ్ మార్గంగా ర్యాలీ పాలిటెక్నిక్ మైదానంలో ముగిసింది. ఈ సందర్భంగా డి. నారాయణ మాట్లాడుతూ, స్వాతంత్ర్యం వచ్చిన నాటి నుండి కాంగ్రెస్ పాలనలో దేశం అన్ని రంగాల్లో వెనుకబడ్డదని, గత 11 ఏళ్లలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశ ఆర్థిక వ్యవస్థను ప్రపంచంలో మూడవ స్థానంలో నిలబెట్టారని తెలిపారు. పాకిస్తాన్, బంగ్లాదేశ్, తుర్కియే చర్యలకు మిస్సైల్ తో బదులిచ్చే ధైర్యాన్ని మోదీ ప్రపంచానికి చూపారని గుర్తుచేశారు. స్వాతంత్ర సమరయోధుల త్యాగాన్ని స్ఫూర్తిగా తీసుకుని, దేశం కోసం సర్వస్వం త్యాగం చేసేందుకు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. నరేంద్ర మోదీ మూడవ పర్యాయం ప్రధానిగా ఎర్రకోటపై జాతీయ పతాకాన్ని ఎగురవేశారని, కాంగ్రెస్‌ను మూడు రాష్ట్రాలకు పరిమితం చేశారని తెలిపారు. కాంగ్రెస్ నాయకులు ఎన్ని వేషాలు వేసినా మోదీ ప్రజల గుండెల్లో నిలిచిపోతారని, 2029 నాటికి కాంగ్రెస్ అంతరించిపోతుందని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అయ్యగారి ప్రభాకర్ రెడ్డి, సబ్బిరెడ్డి వెంకట్ రెడ్డి, మాజీ జడ్పీ చైర్మన్ ఆర్. లోక్నాథ్ రెడ్డి, జిల్లా నాయకులు, మండల నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సాంప్రదాయాలను, రాజ్యాంగాన్ని గౌరవిస్తే ప్రపంచ శాంతి సాధ్యం

**దేశం నాకేమిచ్చింది? భావం కంటే దేశానికి నేనేమి ఇచ్చాను అనే భావంతో సాగుదాం**

**ప్రధానోపాధ్యాయులు రామకృష్ణారెడ్డి**



**అగ్ని ధార న్యూస్ వనపర్తి జిల్లా:** మన సంస్కృతి సాంప్రదాయాలను రాజ్యాంగాన్ని మనతోపాటు పొరుగు దేశాలు కూడా గౌరవిస్తే ప్రపంచశాంతి సాధ్యమవుతుందని గంగవరం రామకృష్ణారెడ్డి అన్నారు. "దేశం నాకు ఏమిచ్చింది?" అనే భావన కంటే "దేశానికి నేను ఏమిచ్చాను?" అనే భావనతో ప్రతి ఉపాధ్యాయుడు తన కార్యాచరణను ప్రారంభిస్తే, వారి ఆదర్శాన్ని అనుసరించి విద్యార్థుల్లో దేశభక్తి వికసిస్తుందని తపస్విని పాఠశాల ప్రధానోపాధ్యాయులు గంగవరం రామకృష్ణారెడ్డి పేర్కొన్నారు. 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా వనపర్తి పట్టణంలోని తపస్విని కిడ్స్ ప్లే స్కూల్‌లో జరిగిన కార్యక్రమంలో ఆయన ప్రసంగించారు. పాఠశాలలోనే దేశ భవిష్యత్తు తీరు నిర్ణయమవుతుందని, ఉపాధ్యాయ వృత్తికి ఉన్నత స్థానాన్ని కల్పించే దేశం సుభిక్షంగా, సంపన్నంగా, సురక్షితంగా ఉంటుందని వివరించారు. భారతదేశంలోని సాంప్రదాయాలు, రాజ్యాంగ విలువలను ప్రపంచంలోని అనేక దేశాలు గౌరవిస్తున్నాయని, అలాంటి గౌరవం మరింత పెరిగితే ప్రపంచం మొత్తం శాంతిగా ఉండే అవకాశాలు ఉన్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో చిన్నారులు దేశభక్తి గీతాలు ఆలపించి ఆకట్టుకున్నారు. ఉపాధ్యాయులు, పట్టణ ప్రముఖులు, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలకు పరామర్శ

**కడ్తాల్ మాజీ సర్పంచ్ లక్ష్మీ నర్సింహ్మా రెడ్డి**



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** కడ్తాల్ మండలానికి చెందిన పలువురు మృతుల కుటుంబాలను కడ్తాల్ మాజీ సర్పంచ్ లక్ష్మీ నర్సింహ్మా రెడ్డి పరామర్శించారు. వాసుదేవపూర్ గ్రామ మాజీ సర్పంచ్ నరేందర్ నాయక్ తండ్రి పాత్లావత్ సక్రియా నిన్న రాత్రి మరణించారు. విషయం తెలుసుకున్న మాజీ సర్పంచ్ లక్ష్మీ నర్సింహ్మా రెడ్డి వాసుదేవ్ పూర్ గ్రామంలో మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మాజీ సర్పంచ్ నరేందర్ కుటుంబాన్ని ఓదార్చారు. అనంతరం మాధారం గ్రామంలో నిన్న సాయంత్రం, రైతు ఆమంచ కృష్ణయ్య వ్యవసాయ పొలంలో కరిగెటు దున్నతుండగా ట్రాక్టర్ తిరగబడి మృతిచెందాడు. మాధారం గ్రామంలో మృతదేహానికి పూలమలలతో నివాళులర్పించి, మృతుడి కుటుంబాన్నీ ఓదార్చి 5,000 ఆర్థిక సహాయం అందజేశారు. మృతుల కుటుంబాలకు భరోసానిచ్చారు. బాధిత కుటుంబాలకు అండగా ఉంటామని హామీ ఇచ్చారు. మృతుల కుటుంబాలను పరామర్శించిన వారిలో మాజీ ఎంపీటీసీలు లచ్చిరామ్ నాయక్, మంజులాచంద్రమౌళి,పంతు నాయక్,మాజీ సర్పంచులు శ్రీను నాయక్, శ్రీ రాములు గౌడ్ మంగలపల్లి నర్సింహా, నింగ్యారీ శ్రీను,శ్రీనివాస్ గౌడ్,బండి చంద్రమౌళి అశోక్,నాగార్జున,బట్టు సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఐ సి హెచ్ ఉద్యోగికి ప్రశంసపత్రం



**అగ్నిధార న్యూస్ రామగుండం ఆగస్టు 15** ఎన్ టి పి సి పర్మనెంట్ టౌన్షిప్ లోని ఇండియన్ కాఫీ హౌస్(ఐ సి హెచ్) క్యాంటీన్ ఉద్యోగి సునీల్ పలు సేవా కార్యక్రమాలు చేసినందుకుగాను ఎన్ టి పి సి ఈ డి చందన్ కుమార్ సమంత చేతుల మీదుగా ప్రశంసా పత్రాన్ని అందజేశారు. స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా ఉత్తమ సేవలందించిన పలువురు ఉద్యోగులకు ప్రశంసా పత్రాన్ని కార్యక్రమంలో క్యాంటీన్ ఉద్యోగి సునీల్ కుమార్ కు ప్రశంస పత్రాన్ని అందజేశారు. విధి నిర్వహణలో ఉత్తమ సేవలు అందించినందుకు గాను, అంకితభావంతో పనిచేసిన ఆయనను ఎన్ టి పి సి సీజీఎం, జిఎం లు ప్రత్యేకంగా అభినందించారు.

## జాతీయ జెండా ఆవిష్కరించిన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బసవయ్యగౌడ్



**అగ్నిధారన్యూస్: శంకరపట్నం ఆగస్టు/15** శంకరపట్నం మండల కేంద్రంలో నిర్వహించిన పంద్రాగస్టు వేడుకలలో మండల కేంద్రంలో జాతీయ జెండాను ఆవిష్కరించిన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గొపగోని బసవయ్యగౌడ్,ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ మహనీయుల యొక్క త్యాగాల ఫలితమే ఈ స్వతంత్ర ఫలాలు అని ఆయన కొనియాడారు, ఈ కార్యక్రమంలో టిపిసి సభ్యులు బత్తిని శ్రీనివాస్ గౌడ్, ఏఎంసీ చైర్మన్ నాంపల్లి తిరుపతి, కేశపట్నం మాజీ సర్పంచ్ బండారి తిరుపతి, పార్టీ అనుబంధ సంఘాల నాయకులు, మరియు సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు

## పాలకులు మారినా స్వాతంత్ర్య ఫలాలు దక్కని ప్రజలు, కార్మికులు.

**సిపిఐ, ఏఐటియుసి నాయకులు.**



అగ్నిధార న్యూస్ ,(రామగుండం): దేశంలో పాలకులు మారినా ప్రజలకు, కార్మికుల కు ఇంకా స్వాతంత్ర్య ఫలాలు దక్కలేదని సిపిఐ జిల్లా పూర్వ కార్యదర్శి గౌతం గోవర్ధన్, సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఎఐటియుసి ఆర్జీ వన్ బ్రాంచి కార్యదర్శి ఆరెల్లి పోషం లు పేర్కొన్నారు. శుక్రవారం గోదావరిఖని భాస్కర్ రావు భవన్ లో జరిగిన 79 వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా సిపిఐ నగర కార్యదర్శి కనకరాజు తో పాటు ఆరేల్లి పోషం లు జాతీయ పతాకాలను ఆవిష్కరణ చేయగా , అనంతరం వారు మాట్లాడుతూ ఎందరో స్వాతంత్ర సమరయోధులు వారి ప్రాణాలను సైతం తృణప్రాయంగా భావించి ప్రాణత్యాగాలు చేసి మనకు ఈ స్వాతంత్ర్యాన్ని అందించారని వారు పేర్కొన్నారు. ఆర్థిక మరియు సామాజిక అసమానతలు తొలగిపోయి , బడుగు బలహీన వర్గాల పేద ప్రజలందరికి సమన్యాయం, సమాన హక్కులు అందినప్పుడే ఈ దేశం మిగతా దేశాల కంటే ఆర్థికంగా, సామాజికంగా అభివృద్ధి చెందుతుంది అని వారు తెలిపారు. అదేవిధంగా దేశ అభివృద్ధిలో కూడా సింగరేణి సంస్థ యొక్క కార్మికుల కృషి ఎంతగానో ఉందని వారి ప్రాణా త్యాగాలతో నేడు మనం పునాదులను వేసుకుని సంస్థని అభివృద్ధి దిశగా ప్రయాణం సాగిస్తూ ఉన్న కార్మికులకు చెందిన సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం, యాజమాన్యం కృషి చేయాలని వారు డిమాండ్ చేశారు. ఏఐటియుసి ఆర్జీ వన్ బ్రాంచి సహాయ కార్యదర్శి రంగు శ్రీను అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో సిపిఐ, ఏఐటియుసి నాయకులు సయ్యద్ సోహేల్, బలుసు రవి, ఆఫీస్ కార్యదర్శి తొడుపునూరి రమేశ్ కుమార్ తో పాటు తదితరులు పాల్గొన్నారు

## వెల్దండ మండలంలో ఘనంగా 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

**ఎమ్మెల్యే కసి రెడ్డి నారాయణ రెడ్డి**



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)**వెల్దండ మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పార్టీ మండల అధ్యక్షుడు మోతిలాల్ నాయక్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే కసి రెడ్డి నారాయణ రెడ్డి తో కలిసి 79వ స్వతంత్ర వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు సింగల్ విండో డైరెక్టర్ మట్ట వెంకటయ్య గౌడ్,మాజీ సర్పంచ్ భూపతి రెడ్డి,మైనార్టీ సెల్ అధ్యక్షుడు రషీద్,యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మట్ట భరత్ గౌడ్, మరియు తదితరులు పాల్గొన్నారు.

## డబల్ బెడ్రూమ్ కాలనీలో 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** కల్వకుర్తి పట్టణంలోని డబల్ బెడ్ రూమ్ ఇండ్ల కాలనీ వాసులు స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ సర్పంచ్ ఆనంద్ కుమార్ హాజరై డబల్ బెడ్ రూమ్ డెవలప్మెంట్ కల్వకుర్తి అసోసియేషన్ అధ్యక్షులు ఆంజనేయులు జండా ఆవిష్కరణ చేశారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి నరసింహ, ఉపాధ్యక్షురాలు కృష్ణవేణి, సహాయ కార్యదర్శి పద్మ, నాయకులు సాయిబాబా, దాస్య నాయక్ వెంకటేష్ వెంకటయ్య సుభాన్ ,చంద్రయ్య, చంద్రమౌళి, గడ్డం కృష్ణ, శ్రీనివాసులు,కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## తలకొండపల్లి మండలంలో ఘనంగా 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

**కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దోకూరి ప్రభాకర్ రెడ్డి**



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** తలకొండపల్లి మండలంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దోకూరి ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో 79వ స్వతంత్ర వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కిసాన్ సెల్ రాష్ట్ర నాయకులు మోహన్ రెడ్డి, డిసిసి కార్యదర్శి రవీందర్ యాదవ్, ఏఎంసి డైరెక్టర్ అజీమ్, మైనార్టీ సెల్ అధ్యక్షులు ఆరిఫ్, మాజీ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు జనార్ధన్ ,టౌన్ అధ్యక్షులు పెరుమండ్ల రమేష్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు చెన్నకేశవులు, యువజన కాంగ్రెస్ కల్వకుర్తి తాలూకా కార్యదర్శి నరేష్ ఉపాధ్యక్షులు రమేష్ ,మండల యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి రాజేందర్ నాయక్ అలాగే కాంగ్రెస్ పార్టీ కర్యకర్తలు తుమ్మ నరసింహ, పాండు, నరసింహారెడ్డి, మలేష్, శ్రీను, మరియు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాస్వామ్య పరిరక్షణకు పాటుపడాలి

**ప్రజాస్వామ్యవాదులకు, కాంగ్రెస్ శ్రేణులకు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి పిలుపు**



**అగ్నిధారా న్యూస్ ఆగస్టు/15** ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించుకోవడానికి ప్రతి ఒక్కరూ పాటుపడాలని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ పిలుపునిచ్చారు. ఎల్ఎండీ కాలనీలోని ప్రజాభవన్ లో 79వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా జాతీయ జెండాను శుక్రవారం ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన నియోజకవర్గ ప్రజలకు, కాంగ్రెస్ పార్టీశ్రేణులకు, ప్రజాప్రతినిధులకు,అధికారులకు స్వాతంత్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ మహనీయుల త్యాగాలతో సిద్ధించిన స్వాతంత్ర్యం వల్ల లభించిన ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యతమనందరిపై ఉందన్నారు. ముఖ్యంగా ప్రజాస్వామిక వాదులు, కాంగ్రెస్ పార్టీశ్రేణులు ప్రజాస్వామ్య పరిరక్షణకు నడుంబిగించాలన్నారు. దేశవ్యాప్తంగా వివిధ మార్గాల్లో ఓట్లను కొల్లగొట్టేందుకు బీజేపీతో ఎన్నికల సంఘం కుమ్మక్కు అయినట్టుగా వచ్చిన ఆరోపణలు ఇప్పుడు దేశవ్యాప్తం గా చర్చనీయాంశంగా మారాయన్నారు. కర్ణాటకలోని బెంగళూరు సెంట్రల్ లోక్‌సభ స్థానం, దాని పరిధిలోని మహదేవపుర అసెంబ్లీ సెగ్మెంట్ లో పెద్ద ఎత్తున ఓట్ల చోరీ జరిగిందన్నారు. ఫామ్ 6 బీ పేరుతో లక్షా 60వేల ఓట్ల చోరీ జరిగిందన్నారు. ప్రజాస్వామ్యానికి ఎన్నికల విశ్వసనీయతకు తూట్లు పొడిచేలా జరిగిన ఓట్ల చోరీ వ్యవహారంపై ప్రజలను జాగృతపర్చాల్సిన అవసరం ఉందన్నారు. ఈ వేడుకలో తిమ్మాపూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బండారి రమేశ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు తుమ్మనపల్లి శ్రీనివాసరావు, గోపు మల్లారెడ్డి, శ్రీగిరి రంగారావు, గంకిడి లక్ష్మారెడ్డి, ముద్దసాని శ్రీనివాస్ రెడ్డి, కంది అశోక్ రెడ్డి, కొత్త తిరుపతి రెడ్డి, చింతల లక్ష్మారెడ్డి, గొట్టెముక్కుల సంపత్ రెడ్డి , బండి మల్లేశం, రామిడి తిరుపతి, బక్కారెడ్డి, సాయిరి దేవయ్య, దుడ్డెల కుమార్, తాళ్ల కుమార్, ఎల్లారెడ్డి, సమద్, అంకూసు, అజయ్, డాక్టర్ లక్ష్మణ్, ఎం ప్రసాద్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# ఎందరో త్యాగమూర్తుల త్యాగాల ఫలితమే దేశానికి స్వతంత్రం

**స్వతంత్ర దేశంలో అందరూ సోదరభావంతో మెలగాలి**
**రాజ్యాంగం కల్పించిన హక్కులు అందరూ ఉపయోగించుకొని అన్ని రంగాల్లో ఎదగాలి**
**సమతా సైనిక దళ్ రాష్ట్ర నాయకులు సమతా ఫౌండేషన్ చైర్మన్ మార్షల్ దుర్గం నగేష్**



**అగ్ని ధార న్యూస్,(రామగుండం):** ఎందరో త్యాగమూర్తుల త్యాగాల ఫలితంగానే దేశానికి స్వతంత్రం వచ్చిందని, స్వతంత్ర దేశంలో దేశ ప్రజలందరూ సోదరభావంతో మెలుగుతూ రాజ్యాంగం కల్పించిన హక్కులను, రిజర్వేషన్లను ఉపయోగించుకొని ఆర్థిక, సామాజిక, రాజకీయ రంగాల్లో ఎదగాలని సమతా సైనిక దళ్ రాష్ట్ర నాయకులు సమతా ఫౌండేషన్ చైర్మన్ మార్షల్ దుర్గం నగేష్ అన్నారు. ఈ మేరకు శుక్రవారం 79వ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని సమతా సైనిక దళ్ ఎన్ టి పి సి పట్టణ కమిటీ ఆధ్వర్యంలో రామగుండం కార్పొరేషన్ ఇందిరమ్మ కాలనీలోని అంబేద్కర్ భవన నిర్మాణ స్థలంలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సమతా సైనిక దళ్ రాష్ట్ర నాయకులు సమతా ఫౌండేషన్ చైర్మన్ మార్షల్ దుర్గం నగేష్ హాజరై భరతమాత, అంబేద్కర్ చిత్రపటాలకు పూలు వేసి జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. బ్రిటిష్ సామ్రాజ్యవాదుల కబంధహస్తాల్లో 200 సంవత్సరాల పైగా బానిసత్వంలో మగ్గిపోతున్న భారతదేశానికి స్వాతంత్రం కావాలని ఎందరో త్యాగమూర్తులు తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా త్యాగాలు చేయడం ద్వారానే భారత దేశానికి స్వాతంత్రం వచ్చిందని అన్నారు, దేశం కోసం ప్రాణాలు అర్పించిన ప్రతి ఒక్కరికి జోహార్లు నివాళులు అర్పించారు. స్వతంత్ర దేశంలో అందరూ సమానత్వంతో జీవించాలని సర్వసత్తాక, సార్వభౌమ సామ్యవాద, ప్రజాస్వామ్య లౌకిక గణతంత్ర రాజ్యాంగాన్ని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ దేశానికి అందించారని తెలిపారు. ప్రజలందరూ రాజ్యాంగం లోని హక్కులని రిజర్వేషన్లని ఉపయోగించుకొని ఆర్థికంగా రాజకీయంగా సామాజికంగా ఎదగాలని ఆకాంక్షించారు. డాక్టర్ అంబేద్కర్ చూపిన పే బ్యాక్ టు ద సొసైటీ నినాదంతో ప్రతి ఒక్కరు పేదవారి కోసం తమ సమయాన్ని, సంపదను, జ్ఞానాన్ని అందించాలన్నారు. అంతేకాకుండా బాధ్యత గల పౌరులుగా దేశం కోసం, సమాజం కోసం పని చేయాలని వారు పిలుపు నిచ్చారు. ఈ సందర్భంగా అందరికీ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పొలుదాసరి కళ్యాణ్, ఐఎఫ్టియు నాయకులు కుమ్మరి మల్లేష్ సమతా సైనిక దళ్ నాయకులు చీమల ఆనంద్, గూడూరు లవన్ కుమార్, దుర్గం వెంకట నరసయ్య, నేతకాని సంఘం నాయకులు చందనగిరి తిరుపతి, జాడి బాలయ్య, సెగ్గం రాజయ్య, స్థానిక పెద్దలు కిస్తయ్య, శ్రీనివాస్, రహీం , వెంకన్న, మెకానిక్ శ్రీనివాస్, మహిళలు నాయకపు రాణి, బండి లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

# మండలవ్యాప్తంగా రెపరేపలాడిన మువ్వన్నెల జాతీయ జెండా







**అగ్నిధారన్యూస్ "(సంగారెడ్డి)"** సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండలవ్యాప్తంగా శుక్రవారం స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది, తహశీల్దార్ కార్యాలయం వద్ద తహశీల్దార్ ఆశాజ్యోతి, మండల ప్రజాపరిషత్ కార్యాలయం వద్ద ఎంపీడీఓ మసూద్ షరీఫ్, పోలీస్ స్టేషన్లో ఎస్సై చైతన్య కిరణ్ మండల వనరుల కేంద్రంలో ఎంఈఓ మణయ్య,, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ నిఖిల,విద్యుత్ ఉపకేంద్రం వద్ద ఎఈ మోహన్,మార్కెట్ కార్యాలయంలో చైర్మన్ సుధాకర్ రెడ్డి,ఐకేపీ వద్ద ఏపీఎం బాలకృష్ణ, పశు దవాఖాన వద్ద డాక్టర్ పాండ్యన్,గ్రంథాలయం వద్ద అధికారి పులమ్మ,పోస్ట్ ఆఫీసు వద్ద సంగమేశ్వర్ పాటిల్,రైతువేదికల వద్ద ఏఈవో లు,అన్ని గ్రామాల పంచాయతీ కార్యాలయాల వద్ద పంచాయతీ కార్యదర్శులు ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలలో కరస్పాండెంట్లు ప్రధానోపాధ్యాయులు ప్రిన్సిపాల్ లు,హాస్టల్ ల వద్ద వార్డెన్ లు,అంగన్వాడీ కేంద్రాలలో టీచర్లు,తెలంగాణ తల్లి విగ్రహం వద్ద బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు వివిధ యూత్ సభ్యులు స్వాతంత్రం కోసం పోరాడిన మహానుభావుల చిత్రపటాలకు పూజా కార్యక్రమాలు నిర్వహించి జాతీయ జెండాను ఆవిష్కరించి జాతీయ గీతాన్ని అలపించారు ఆయా పాఠశాలలలో విద్యార్థులు నృత్యాలు పాటలు ఉపన్యాసాలు,పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు, ఆటపాటలలో సాంస్కృతిక కార్యక్రమాలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను ప్రదానం చేశారు.

## శివాజీ యూత్ ఆధ్వర్యంలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు





**అగ్నిధారన్యూస్"( సంగారెడ్డి)"** సంగారెడ్డి జిల్లా మండలకేంద్రమైన రాయికోడ్ లో స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం ఛత్రపతి శివాజీ యూత్ ఆధ్వర్యంలో శివాజీ చౌక్ వద్ద,వాల్మీకి మందిరం వద్ద పిల్లలు,పెద్దలు,యువకులు స్వాతంత్రం కోసం పోరాడిన మహానుభావుల చిత్రపటాలకు పూజాకార్యక్రమాలు నిర్వహించి జాతీయ జెండాను ఆవిష్కరించి జాతీయ గీతాన్ని అలపించడం జరిగింది.

## రక్తదాతకు ప్రశంస పత్రం



**అగ్నిధారన్యూస్ పెద్దపల్లి** తానుపుట్టి, పెరిగింది కోల్ బెల్ట్ ప్రాంత మైన గోదావరిఖనిలో.. ప్రస్తుతం తన తల్లి జన్మస్థలంలో స్థిరనివాసం ఏర్పరచుకున్నాడు. 2006 నుండి రక్తం అవసరత లో ఉన్నవారికి.. కులమత భేదాలకు అతీతంగా మానవ దృక్పథంతో రక్తదానం చేయడం ప్రారంభించాడు. 2025 ఆగస్టు నాటికి 23 సార్లు తన రక్తాన్ని దానం చేశాడు. తాను చేయడమే కాకుండా ఇతరులు సైతం సామాజిక సేవలో కొనసాగాలని పిలుపునిస్తూ.. ఇతరుల చేత రక్త దానం చేయిస్తున్నారు. గ్రామస్థాయిలో అవసరతలో ఉన్నచోట మినీ మెడికల్ క్యాంప్స్ నిర్వహిస్తూ.. డాక్టర్స్ చేత పరీక్షలు చేసి, వారి సూచనల మేరకు ఉచిత మందుల పంపిణీ కార్యక్రమాలను నిర్వహిస్తూన్నాడు. తన సేవలను, పరిశీలించిన పెద్దపెల్లి జిల్లా కలెక్టర్ శ్రీ కోయ శ్రీహర్ష, అతన్ని ప్రశంసించి, ప్రోత్సహించడం కోసం.. స్వాతంత్ర దినోత్సవం నాడు నిర్వహించే ప్రశంస పత్రాల పంపిణీ కార్యక్రమంలో పల్లె శాంతిరాజ్ పేరును పరిగణలోకి తీసుకున్నారు. శుక్రవారం పెద్దపల్లి కలెక్టరేట్ స్వాతంత్ర దినోత్సవ వేడుక కార్యక్రమంలో పెద్దపల్లి, రామగుండం ఎమ్మెల్యేలు విజయ రమణారావు, మక్కాన్సింగ్ రాజ్ ఠాకూర్ చేతుల మీదుగా ప్రశంసా పత్రాన్ని ఆయనకు అందజేశారు. ఈ సందర్భంగా పల్లె శాంతిరాజును పలువురు పాత్రికేయులు, పెద్దపెల్లి జిల్లా క్రైస్తవ సంఘాల నాయకులు, యువత, దళిత మేధావులు.. తమ గ్రామానికి మంచి పేరు తీసుకుని వస్తున్నందుకు హనుమంతుని పేటకు చెందిన పలువురు పెద్దలు ఆయనను అభినందించారు. పల్లె శాంతిరాజ్ సామాజిక సేవతోపాటు.. మరోవైపు దేశ స్వేచ్ఛ పక్షపత్రిక సంపాదకీయునిగా కొనసాగుతున్నాడు.

## వనపర్తిలో స్వతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా



**అగ్ని ధార న్యూస్ వనపర్తి జిల్లా:** 79వ స్వతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం వనపర్తి జిల్లా కలెక్టరేట్‌లో జరిగిన వేడుకల్లో చీఫ్ విప్ తెలంగాణ శాసనమండలి పట్నం మహేందర్ రెడ్డి, దేవరకద్ర శాసనసభ్యులు మధుసూదన్ రెడ్డి, వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘరెడ్డి పాల్గొన్నారు.మొదట జిల్లా పోలీస్ శాఖ తరపున గౌరవ వందనలు స్వీకరించి, అనంతరం జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. స్వాతంత్ర్య సమరయోధుల కుటుంబాలను సన్మానించి, పలు పాఠశాలల విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి.విధి నిర్వహణలో ప్రతిభ కనబరిచిన పలువురు అధికారులకు ప్రశంసా పత్రాలను అందజేశారు. అనంతరం కలెక్టర్ కార్యాలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన పలు స్టాళ్లను సందర్శించారు.

## ఉత్తమ ఉద్యోగిగా మంథని డిఎల్పిఓ

**– కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంస పత్రం**



**అగ్నిధార న్యూస్ మంథని :** ఉత్తమ ఉద్యోగిగా మంథని డివిజనల్ పంచాయతీ అధికారి కె.సతీష్ ఎంపికయ్యారు. 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా పెద్దపల్లి జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా విధి నిర్వహణలో భాగంగా ప్రశంసనీయ సేవలకు గుర్తింపుగా ఉత్తమ ఉద్యోగిగా ఎంపిక కాబడి ప్రశంసా పత్రము అందుకున్నారు.

## మంత్రి శ్రీధర్ బాబును కలిసి కృతజ్ఞతలు తెలిపిన సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్

**– సహకార సంఘాల పదవీకాలం మరో ఆరు నెలల పాటు పొడిగింపు**



**అగ్నిధార న్యూస్ మంథని :** సహకార సంఘాల పదవీకాలం మరో ఆరు నెలల పాటు పొడిగించడం పట్ల సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ కరీంనగర్ లో ఐటి, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబును కలిసి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా ఐటి, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబుకు పూల బొకే ఇచ్చి శాలువాతో ఘనంగా సత్కరించారు.సహకార సంఘాల్లో మరో మారు రైతులకు సేవ చేసే భాగ్యాన్ని కల్పించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, వ్యవసాయ, సహకార శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు లకు ఈ సందర్భంగా సంఘ పాలకవర్గ సభ్యుల తరపున ప్రత్యేకతలు కృతజ్ఞతలు తెలిపారు.సింగిల్ విండో చైర్మన్ వెంట ఐఎన్టియుసి కార్యదర్శి పేరవేన లింగయ్య, సీనియర్ కాంగ్రెస్ నాయకులు కడుదుల కోటయ్య, రామ్ రాజశేఖర్, సవాయి గణేష్, ఎడ్ల శ్రావణ్, తదితరులు ఉన్నారు.

## బిఎస్పి పార్టీ ఆధ్వర్యంలో భారత స్వాతంత్ర 79 వ దినోత్సవ వేడుకలు



**అగ్నిధార న్యూస్,( రామగుండం):** బహుజన్ సమాజ్ పార్టీ రామగుండం నియోజకవర్గం గోదావరిఖని చౌరస్తా పార్టీ కార్యాలయంలో 79.వ భారత స్వాతంత్ర దినోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బీఎస్పీ పార్టీ జిల్లా ఇంచార్జి పేగ నరేష్ , నాయకులు కాంపెల్లి అనిత కే ఎల్ బహుజన్ రామగుండం నియోజకవర్గ ఇంచార్జి జింక ఉదయ్ , విచ్చేసి డాక్టర్ బి. ఆర్. అంబేద్కర్ గారి చిత్రపటానికి పూల వేసి, జిల్లా మహిళా కన్వీనర్ అనిత కెల్ బహుజన్ భారత త్రివర్ణ పతకాన్ని ఆవిష్కరించినారు, అనంతరం మాట్లాడుతూ స్వాతంత్రకోసం పోరాడిన మహనీయులను స్మరిచారు దేశంలో బహుజన హక్కులకోసం పోరాడిన మహనీయుడు బాబాసాహెబ్ అంబేద్కర్ కృషిని రాజ్యాంగ నిర్మాణం కోసం చేసినత్యాగన్నీ అనిత బహుజన్ కొనియాడారు, స్వాతంత్ర భారతంలో విద్య, ఉద్యోగ, సామాజిక, రాజకీయ, ఆర్థిక రంగాలలో బహుజనులకు జరుగుతున్న అన్యాయలను గుర్తించి బహుజనులకు స్వాతంత్ర ఫలాలు దక్కలంటే రాజ్యాధికారం ద్వారానే సాధ్యంమని భారత రాజకీయలను శాసించేందుకు బీఎస్పీ పార్టీ ఏర్పాటు చేసి బహుజనులను రాజకీయా చైతన్యం చేసిన మాన్యశ్రీ కాన్షీరాం ఉద్యమాల చరిత్రను గుర్తు చేశారు,ఈ కార్యక్రమంలో రామగుండం నియోజకవర్గ జనరల్ సెక్రటరీ మారపెల్లి రవికుమార్ నియోజక వర్గ కన్వీనర్ జనగాం మల్లేష్ సీనియర్ నాయకులు సిరికొండ సది, కనకం లక్షయ్య రాయపోషం తదితరులు పాల్గొన్నారు

# పల్లెవెలుగు బస్ సేవలు ప్రారంభించిన ఎమ్మెల్యే

**అగ్నిధార న్యూస్,( రామగుండం):** పాలకుర్తి మండలం లోని ఎల్కలపల్లి గ్రామంలో శుక్రవారం ఎంతో హర్షోత్సాహంగా పల్లెవెలుగు బస్ ప్రారంభోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రామగుండం ఎమ్మెల్యే ఎం.ఎస్. రాజ్ ఠాకూర్ , వారి సతీమణి మనాలి ఠాకూర్‌లు పాల్గొని పల్లె ప్రజలతో ఆనందం పంచుకున్నారు. ఈ కొత్త బస్ సర్వీసులు ఎల్కలపల్లి గుంటూరుపల్లి రేపల్లెవాడ సబితం పెద్దపల్లి మార్గంలో నడపబడి, ఈ ప్రాంత ప్రజలకు పట్టణాలకు అనుసంధానాన్ని మెరుగుపరచనుంది. ఈ నిర్ణయం వల్ల విద్యార్థులు, ఉద్యోగులు, వృద్ధులు రైతులకు నిరంతర రవాణా సౌకర్యం లభించనుంది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ "ప్రజల కోసం సేవ చేయడమే నా ధ్యేయం. ఎల్కలపల్లి వాసులు గత కొంతకాలంగా ప్రజా రవాణా కోసం ఎదురుచూస్తున్నారు. వారి కోరికను నేడు తీర్చడం నా కోసం గర్వకారణం. ఈ బస్ మార్గం వల్ల విద్యార్థు లకి కాలేజీలకు వెళ్లడం సులభతరమవుతుంది. రైతులు తమ పంట ఉత్పత్తుల ను మార్కెట్‌కు తీసుకెళ్లేందుకు ఇబ్బందులు పడాల్సిన అవసరం లేదు. ఈ మార్గం ప్రాంత అభివృద్ధికి దోహదపడుతుందని తెలిపారు" ఎమ్మెల్యే సతీమణి మనాలి ఠాకూర్ మాట్లాడుతూ: ఇలాంటి కార్యక్రమాలలో పాల్గొనడం ఎంతో ఆనందంగా ఉంది. మహిళలు, వృద్ధులు చిన్న పిల్లలకు ప్రయాణ సౌకర్యం అందించడం సమాజ అభివృద్ధి కి అవసరం. గ్రామీణ మహిళలు స్వయంనిర్భరత వైపు ముందడుగు వేయాలంటే రవాణా ఒకముఖ్యమైన అంశం అని అన్నారు ఈ కార్యక్రమం లో స్థానిక ప్రజాప్రతినిధులు మండల అధికారులు పంచాయతీ సభ్యులు, విద్యార్థులు, యువత గ్రామ పెద్దలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ప్రజలు పూలతో స్వాగతం పలకగా గ్రామంలోని మహిళలు హారతుల తో ఎమ్మెల్యే దంపతులను ఆత్మీయంగా ఆహ్వానించారు. గ్రామస్తు లు ఈ సందర్భంగా మాట్లాడుతూ, "ఇన్నాళ్ళుగా ఎదురుచూసిన రవాణా సౌకర్యం మా గ్రామానికి అందించిన ఎమ్మెల్యేకి ధన్యవాదాలు తెలిపారు. ఆయన నాయకత్వంలో గ్రామాలు అభివృద్ధి దిశగా సాగుతు న్నాయన్నారు. కార్యక్రమం అనంతరం ప్రజలతో మమేకమై ఎమ్మెల్యే వారి సమస్యలను స్వయంగా ఆలకించారు. అనేక అభివృద్ధి పనులకు నూతనంగా శంకుస్థాపన చేసి, మరిన్ని సేవ లందించడానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్ర మంలో డిపో మేనేజర్ గ్రామస్తులు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు.




# కలెక్టరేట్ లో ఘనంగా స్వతంత్ర దినోత్సవం వేడుకలు

**పెద్దపల్లి జిల్లాలో నూతనంగా 12 వేల 168 కుటుంబాలకు రేషన్ కార్డ్ జారీ.**

**అమృత 2.0 క్రింద 293 కోట్లతో, ఎస్.టి.పి, పైప్ లైన్ నిర్మాణానికి చర్యలు.**

**స్వాతంత్ర దినోత్సవ వేడుకలలో పాల్గోన్న రాష్ట్ర మైనారిటీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్.**









**అగ్నిధారన్యూస్ పెద్దపల్లి , ఆగస్టు -15:** ప్రజల సంక్షేమం అభివృద్ధి ధ్యేయంగా ప్రభుత్వ పాలన కొనసాగిస్తున్నామని రాష్ట్ర మైనారిటీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ మహమ్మద్ ఓబేదుల్లా కోత్వాల్ సాహెబ్ అన్నారు. సమీకృత జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో పరేడ్ గ్రౌండ్స్ లో నిర్వహించిన స్వాతంత్ర దినోత్సవ వేడుకలలో రాష్ట్ర మైనారిటీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ మహమ్మద్ ఓబేదుల్లా కోత్వాల్ సాహెబ్ ముఖ్య అతిథిగా పాల్గోన్నారు. శుక్రవారం ఉదయం ముఖ్య అతిథి పోలీసు గౌరవ వందనం స్వీకరించి ,జాతీయ పతాకావిష్కరణ చేసారు. అనంతరం ముఖ్య అతిథి తన సందేశాన్ని తెలియజేసారు. మహాలక్ష్మి పథకం కింద మహిళలకు, ట్రాన్స్ జెండర్లకు ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణం పథకాన్ని ప్రవేశపెట్టిందని, దీని ద్వారా మన జిల్లాలో ఇప్పటి వరకు మహిళలకు 155 కోట్ల 80 లక్షల రూపాయలను ఆదా అయ్యాయని పేర్కొన్నారు. మహిళల పై భారం పడకుండా గ్యాస్ సిలిండర్ ను సబ్సిడీ పై 500 రూపాయలకే ప్రజా ప్రభుత్వం సరఫరా చేస్తుందని, మన పెద్దపల్లి జిల్లాలో ఇప్పటి వరకు లక్షా 18 వేల 397 కుటుంబాలకు గ్యాస్ సిలిండర్లను సబ్సీడి పై సరఫరా చేసి సంబంధిత లబ్దిదారుల బ్యాంక్ ఖాతాలలో 14 కోట్ల 3 లక్షల రూపాయలు సబ్సీడీ సోమ్ము జమ చేశామని మైనారిటీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ పేర్కొన్నారు. గృహ జ్యోతి పథకం క్రింద 200 యూనిట్ల లోబడి విద్యుత్ వినియోగిస్తున్న ప్రజలకు ప్రభుత్వం ఉచితంగా విద్యుత్ అందిస్తుందని, మన జిల్లాలో విద్యుత్ పంపిణీ సంస్థలకు 85 కోట్ల 24 లక్షల రూపాయలను గృహ జ్యోతి క్రింద చెల్లించి 1,31,966 కుటుంబాలకు ఉచితంగా విద్యుత్ సరఫరా చేయడం జరిగిందని తెలిపారు. పేద ప్రజల సోంత ఇంటి కలను సాకారం చేసేందుకు ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని ప్రవేశ పెట్టిందని, మన జిల్లాలో మొదటి విడత కింద ఇప్పటి వరకు 6244 ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసి 19 కోట్ల 52 లక్షల రూపాయలను నిర్మాణాలు జరుపుకుంటున్న లబ్ధిదారుల బ్యాంకు ఖాతాలలో జమ చేశామని అన్నారు. 70 ఏళ్ళుగా పి.డి.ఎస్ వ్యవస్థ పేద ప్రజల ఆహార భద్రతకు భరోసా ఇస్తుందని, అదే స్ఫూర్తితో ప్రజా ప్రభుత్వం ఉగాది నుంచి సన్న బియ్యం పంపిణీని ప్రారంభించిందని అన్నారు. పేదల ఆత్మగౌరవానికి మరో ప్రతీక రేషన్ కార్డు లను అర్హులైన పేద కుటుంబాల అందరికీ పంపిణీ చేస్తున్నామని, మన జిల్లాలో నూతనంగా 12 వేల 168 కుటుంబాలకు రేషన్ కార్డ్ జారి చేశామని అన్నారు. రైతులకు అందించే పెట్టుబడి సహాయాన్ని 12 వేల రూపాయలకు పెంచి వానాకాలం పంటకు పెద్దపల్లి జిల్లాలో 1,51,507 మంది రైతుల ఖాతాలో 161 కోట్ల 2 లక్షల రూపాయల రైతు భరోసా నిధులు జమ చేసామని ఆయన అన్నారు. యాసంగి సీజన్ లో 62 వేల 621 మంది రైతుల వద్ద నుండి రూ.926 కోట్ల విలువ గల 4 లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం కొనుగోలు చేసి 48 గంటల లోగా చెల్లింపులు చేసామని తెలిపారు. జిల్లాలో ఆయిల్ పామ్ పంటను 3158 ఎకరాలలో సాగు చేస్తున్న రైతులకు 4 కోట్ల 70 లక్షల సబ్సిడీ అందించామని అన్నారు.కాకతీయ కాలువ క్రింద ఉన్న 2 లక్షల 30 వేల ఆయకట్టు స్థిరీకరణ,10 వేల ఎకరాల కొత్త ఆయకట్టు సాగు నీరు అందించేందుకు శ్రీ లక్ష్మీ నరసింహస్వామి పత్తిపాక రిజర్వాయర్ ను 3 నుంచి 5 టిఎంసీల సామర్థ్యంతో నిర్మాణానికి డిపిఆర్ తయారు కోసం కోటి 10 లక్షల రూపాయల మంజూరు చేసామని అన్నారు. 13 వేల 396 ఎకరాల ఆయకట్టు స్థిరీకరణ చేసే రామగుండం ఎత్తిపోతల పథకం పెండింగ్ పండ్లు యుద్ధ ప్రాతిపదికను పూర్తిచేసే నీటి పారుదల శాఖ మంత్రి చేతుల మీదుగా ప్రారంభించామని తెలిపారు. కూనారం ఆర్.ఓ.బిను 119 కోట్లతో నిర్మిస్తున్నామని, గోదావరిఖని జనరల్ ఆసుపత్రి 160 కోట్లతో నిర్మాణం జరుగుతుందని అన్నారు. ఉపాధి హామీ పనులకు క్రింద ప్రస్తుత సంవత్సరం 44 వేల 986 కుటుంబాలకు 11 లక్షల పని దినాల ఉపాధి కల్పించి 59 కోట్ల 55 లక్షలు ఖర్చు చేశామని తెలిపారు. ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం క్రింద మన జిల్లాలో మహిళా సంఘాల చే 27 స్టిచ్చింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసి పాఠశాల విద్యార్థుల ఏకరూప దుస్తులను కుట్టిస్తున్నామని , 4 క్యాంటీన్, మొబైల్ ఫిష్ రిటైల్ ఔట్ లెట్ లు ఏర్పాటు చేశామని, రెండు సోలార్ విద్యుత్ ఉత్పత్తి ప్లాంట్ల స్థాపన వంటి వివిధ కార్యక్రమాల అమలకు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. మంథని మండలం చిల్లపల్లి గ్రామ పంచాయతీకి ఉమెన్ ఫ్రెండ్లీ పంచాయతీ కేటగిరిలో దీన్ దయాల్ ఉపాధ్యాయ పంచాయతీ సతత్ వికాస్ పురస్కార అవార్డు లభించిందని అన్నారు. జిల్లాలోని పట్టణ ప్రాంతాల్లో 173 కోట్లు ఖర్చు చేస్తూ సిసి రోడ్లు, సిసి డ్రైయిన్లు, బీ.టి రోడ్లు, స్మశాన వాటికలు ఇంటిగ్రేటెడ్ మార్కెట్, పురపాలక భవనం, డంప్ యార్డ్ వంటి పలు అభివృద్ధి పనులు చేపట్టామని, అమృత పథకం 2.0 క్రింద 293 కోట్ల 84 లక్షలతో ఫీవర్ ట్రీట్మెంట్ ప్లాంట్ లు నిర్మిస్తున్నామని అన్నారు. రాజీవ్ ఆరోగ్య శ్రీ కవరేజిని 5 లక్షల నుంచి 10 లక్షలకు పెంచి జిల్లాలో 28 వేల 550 మంది రోగులకు 68 కోట్ల 67 లక్షల రూపాయల విలువ గల క్షత్రియ చికిత్సలను ఆరోగ్యశ్రీ పథకం కింద ఉచితంగా నిర్వహించాం. 23 కోట్ల 75 లక్షలతో గోదావరిఖని జనరల్ ఆసుపత్రి నందు 50 పడకల క్రిటికల్ కేర్ యూనిట్, 26 కోట్లతో, 51 కోట్లతో పెద్దపల్లిలో 100 పడకల ఆసుపత్రి, 22 కోట్లతో మంథధి లో 50 పడకల ఆసుపత్రి నిర్మిస్తున్నామని అన్నారు. భావితరాల మెరుగైన భవిష్యత్తుకు మంచి విద్యే పునాది. మన జిల్లాలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా 15 కోట్ల 81 లక్షలు ఖర్చు చేసి ప్రభుత్వ పాఠశాలలో అభివృద్ధి పనులు పూర్తి చేశామని తెలిపారు. రాబోయే విద్యా సంవత్సరంలో ఏఐ టూల్స్ ఐ.ఎఫ్.పి ప్యానల్స్ ద్వారా విద్యార్థులకు బోధించుటకు జిల్లాలోని ఉపాధ్యాయులకు శిక్షణ అందించామని తెలిపారు. ఎస్సీ వర్గీకరణ, బీసి లకు 42 శాతం రిజర్వేషన్ తో సామాజిక తెలంగాణ సాధనకు కృషి చేస్తున్నామని తెలిపారు. 561 మందికి ఉపాధి కల్పిస్తూ జిల్లాలో 39 కోట్ల పెట్టుబడితో 44 వ్యాపార యూనిట్ లకు అనుమతులు మంజూరు చేసామని, ప్రధానమంత్రి ఉపాధి కల్పన పథకం క్రింద 12 యూనిట్ లను మంజూరు చేశామని, టీ - ప్రైడ్, టీ - ఐడియా క్రింద 27 సేవా రంగ, తయారీ రంగ పరిశ్రమలకు 2 కోట్ల 41 లక్షల సబ్సిడీ రిలీజ్ చేసిందని అన్నారు. అనంతరం ముఖ్య అతిథి జిల్లాలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన 203 మంది ఉద్యోగులకు ప్రశంసా పత్రాలు పంపిణీ చేశారు. 10వ తరగతి, ఇంటర్ లో టాపర్లు గా నిలిచిన 4 విద్యార్థులకు 10 వేల చోప్పున బహుమానం అందించారు. మెప్మా క్రింద 148 స్వయం సహాయక మహిళా సంఘాలకు 17 కోట్ల 36 లక్షల 98 వేల రూపాయల బ్యాంకు లింకేజీ రుణాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు, రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఏ. అన్నయ్య గౌడ్, అదనపు కలెక్టర్లు జె .అరుణశ్రీ, డి.వేణు, డి.సి.పి. కరుణాకర్, ఆర్.డి.ఓ. బి.గంగయ్య, కలెక్టరేట్ ఏ.ఓ. శ్రీనివాస్, జిల్లా అధికారులు, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రెస్ క్లబ్ లో 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు...



**అగ్నిధారన్యూస్ పెద్దపల్లి టౌన్** పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని ప్రెస్ క్లబ్లో శుక్రవారం రోజున 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అధ్యక్ష, కార్యదర్శి, చింతకింది చంద్రమౌళి, నారాయణదాసు అశోక్ లు మాట్లాడుతూ.. ఎందరో మహానుభావుల త్యాగ ఫలితమే 79 స్వాతంత్ర దినోత్సవం అని, మహనీయుల ఆశయ సాధనకు మన వంతుగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షులు ఎండి గౌస్ పాషా, విద్యాసాగర్, పోగుల విజయ్, సీనియర్ పాత్రికేయులు బాలసాని వెంకటేశం, కార్యవర్గ సభ్యులు ఎండి ఇబ్రహీం, బోనాల నాగరాజు, రమేష్, పాత్రికేయులు అడిచర్ల రమేష్, కుమ్మరి ముఖేష్, ఎండి సాదిక్ పాషా, మాజిద్ పాషా, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు







అగ్నిధారన్యూస్ పెద్దపల్లి పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శుక్రవారం 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు జాతీయ జెండాను ఆవిష్కరించి విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణీ చేశారు. ప్రతి వ్యక్తి దేశభక్తి భావం పెంపొందేలా, అమరుల త్యాగాలను గుర్తు చేసుకుంటూ సమసమాజ నిర్మాణానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. పెద్దపల్లి జిల్లా సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో 79వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ప్రత్యేక అతిథి మహమ్మద్ ఒబేదుల్లా కొత్వాల్ సాహెబ్ తో జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష తో రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ తో కలిసి జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొని పలువురు జిల్లా అధికారులకు ప్రశంసా పత్రాలను అందజేసిన అనంతరం పెద్దపల్లి పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో, వ్యవసాయ మార్కెట్ లో అలాగే జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో, చీకురాయి కూడలి వద్ద, కామన్ చౌరస్తా, జెండా చౌరస్తా, మసీదు చౌరస్తా, బస్ స్టాండ్ సమీపంలోని వ్యాన్ అసోసియేషన్, రైల్వే స్టేషన్ హామీల వద్ద పలు ప్రాంతాల్లో జాతీయ జెండా ఆవిష్కరణ చేసిన పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు .. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు, ఆర్డీవో, పలువురు తహసీల్దార్లు, జిల్లా అధికారులు, పోలీస్ యంత్రాంగం జిల్లా గ్రంధాలయం చర్మన్, వ్యవసాయ మార్కెట్ చైర్మన్లు, డైరక్టర్లు, మాజీ కౌన్సిలర్లు, ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## భారత స్వాతంత్ర్య పోరాటం ఒక అలుపెరగని పోరాటం

**-సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్**



**మంథని:** భారత స్వాతంత్ర్య పోరాటం ఒక అలుపెరగని పోరాటమని, ఎందరో త్యాగాలకు ప్రతీక అని మంథని సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం మంథని సహకార సంఘ కార్యాలయ ఆవరణలో సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ మాట్లాడుతూ ఎందరో త్యాగాలకు ప్రతీక మనం జరుపుకుంటున్న స్వాతంత్ర దినోత్సవం అని అన్నారు. అహింస సిద్ధాంతాన్ని నమ్మి ఏకతాటిపై నడిపించిన గాంధీ కోట్లాది మంది భారతీయుల్లో స్ఫూర్తిని నింపారన్నారు. సుభాష్ చంద్రబోస్, భగత్ సింగ్, సుఖ్‌దేవ్, రాజ్ గురు వంటి ఎందరో యోధులు వారి ప్రాణాలు పణంగా పెట్టి స్వాతంత్రాన్ని సాధించారనీ అన్నారు. స్వాతంత్రం కోసం ప్రాణాలర్పించిన వీరులకు ఈ సందర్భంగా నివాళులర్పించారు. ఐటి, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు సహాయ సహకారాలతో సహకార సంఘాన్ని మరింత అభివృద్ధి పరుస్తానని అన్నారు. సంఘం ద్వారా రైతులకు అన్ని రకాల సేవలందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సంఘ ఉపాధ్యక్షులు బెల్లంకొండ ప్రకాష్ రెడ్డి, డైరెక్టర్లు ఆకుల రాజబాబు, రావికంటి సతీష్ కుమార్, లెక్కల కిషన్ రెడ్డి, కొత్త శ్రీనివాస్, దాసరి లక్ష్మి మోనీడయ్య, దేవల్ల విజయ్ కుమార్, సంఘ కార్యదర్శి మామిడాల అశోక్ కుమార్, ఏఎంసి చైర్మన్ కుడుదుల వెంకన్న, టీజీఈఆర్సి సలహాదారు శశిభూషణ్ కాచే, ప్రముఖ న్యాయవాది ఇనుముల సతీష్, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ పెంద్రి రమ, మాజీ ఉపాధ్యక్షులు శ్రీపతి బానయ్య, మాజీ ఎంపీపీ కొండ శంకర్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఆయిలి ప్రసాద్, నాయకులు ముస్కుల సురేందర్ రెడ్డి, మూల పురుషోత్తం రెడ్డి,వొడ్నాల శ్రీనివాస్, అజీమ్ ఖాన్ ,ఎక్కటి అనంతరెడ్డి, సాదుల శ్రీకాంత్, అక్కపాక సది, గుండా రాజు, గుండా పాపారావు, రామడుగు మారుతి, గోటికారి కిషన్, రవితేజ, ఆకుల శ్రీనివాస్, మేడగొని రాజమౌళి గౌడ్,పర్షవేణి మోహన్, గొల్లపల్లి శ్రీనివాస్, అంకుష్ విజయ్ కుమార్, కొట్టే రమేష్,మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు వీకే రవి, నక్క నాగేంద్ర శంకర్,సంఘ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పార్టీ మారడంలేదు

**పైలట్ రోహిత్ రెడ్డి**

**వికారాబాద్ :** ఇటీవల తన పలు మీడియాలలో , పత్రికలలో తాను పార్టీ మారుతున్నట్లు వచ్చిన కథనాలను వికారాబాద్ జిల్లా తాండూర్ మాజీ ఎమ్మెల్యే పైలట్ రోహిత్ రెడ్డి తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా ఆయన విదేశాల నుంచి వీడియోలను రిలీజ్ చేశారు. గువ్వల బాలరాజును తాను పంపిస్తున్నట్లు వచ్చిన ఆరోపణలను తీవ్రంగా ఖండించారు. తాను కూడా పార్టీ వీడుతున్న దానిపై కూడా మండిపడ్డారు. రాబోయేది బిఆర్ఎస్ ప్రభుత్వమే అని తెలియజేశారు.

Printed Published Edited and Owned by Chegonda Ravikumar Yadav.Printed at Sri Laxmi Printing Press H.NO.4_6_157 Peddapalli Pin co.505172 State Telangana
TITLE CODE:TELTEL02040 EDITOR: Chegonda Ravikumar Yadav Contact Number.8008817828. Email.agnidharanews@gmail.com http://www.agnidharanews.com